Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 Vol.No : 15 | సంచిక : 144 Issue No : 144 | శుక్రవారం Friday | సెప్టెంబర్ 11, 2026 11 SEPTEMBER 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# వాస్తవాలే చెప్పాలి

## మభ్యపెట్టే విదానాలు వద్దు..రివ్యూలు కాదు..రిజల్ట్స్ కావాలి



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : శాఖలు, అంశాలపై గంటల తరబడి రివ్యూలు చేయడం కాదు... రిజల్ట్స్ కావాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను.. అధికారులను నిర్దేశించారు. రాష్ట్ర సచివాలయంలో 8వ జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైంది. గురువారం తొలిరోజు సమావేశంలో జిల్లా కలెక్టర్లకు... అధికారులకు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజా సేవకులుగా ఉందాం... ఈగోలు వద్దు అంటూ కలెక్టర్లకు సూచించారు. గత సమావేశంలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులు ఇక నుంచి తప్పనిసరి కావాలన్నారు. ఓనర్షిప్ తీసుకోగలిగితేనే... లీడర్షిప్ ఇవ్వగలరంటూ అంటూ మంత్రులకు, అధికారులకు స్పష్టం చేశారు.

- ఆలోచనలతో పాటు... అమలూ ఉండాలి
- వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్-వన్ మిషన్.అదే స్వర్ణాంధ్ర
- కరవు ప్రాంతాలకు నీళ్లిస్తేనే నాకు సంతృప్తి
- రియాక్టివ్ నుంచి ప్రో యాక్టివ్ దిశగా అధికారులు పనిచేయాలి
- జిల్లాకు 25, నియోజకవర్గానికి 10-15 ప్రాధాన్యతాంశాలను గుర్తించాలి
- కలెక్టర్లు, అధికారులు, మంత్రుల మధ్య పోటీ ఉండాలి
- 8వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- సాగునీటి రంగంలో విశేష కృషి చేసి వాటర్ మ్యాన్‌గా నిలిచిన సీఎం చంద్రబాబుకు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో స్టాండింగ్ ఓవేషన్

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."27 నెలల్లో అనేక వ్యవస్థాగత మార్పులు చేశాం. ఆ ఫలితాలు కనిపిస్తున్నాయి. 28 కొత్త పాలసీలతో అవకాశాలను అన్ లాక్ చేశాం. రియాక్టివ్ గవర్నెన్స్ నుంచి ప్రో యాక్టీవ్ గవర్నెన్స్‌కు వెళ్లాలి. ఫైల్ పెండింగ్ అంటే అభివృద్ధి పెండింగే. ఫిర్యాదు పెండింగ్ అంటే ప్రజలకు న్యాయం పెండింగ్. విజన్ ఉన్నా.. దాన్ని అమలు చేయకుంటే... అవి నెరవేరని ఆశలుగానే మిగిలిపోతాయి. ఇప్పుడు కాలం మారింది... పనిచేస్తేనే సరిపోదు.. ఫేక్ ప్రచారాలకు కౌంటర్ కూడా ఇవ్వాలి. ఫేక్ ప్రచారం చేస్తుంటే లీడ్ తీసుకుని రియాక్ట్ అవ్వాలి. ప్రభుత్వాన్ని మభ్యపెట్టే నివేదికలు వద్దు...వాస్తవాలు చెప్పాలి.

2 పేజీలో..

## ఏడు సార్లు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ అంటూ కబుర్లు

**అయినా యథేచ్ఛగా ఫేక్ సర్టిఫికెట్లు ఎలా వచ్చాయి?**

- జరగని పోటీలు, టోర్నీలు చూపి సర్టిఫికెట్లు జారీ
- ఆ సర్టిఫికెట్లు బోగస్ అంటూ అసోసియేషన్ల వెల్లడి
- అయినా పట్టించుకోని వెన్నుపోటు కూటమి ప్రభుత్వం
- అడ్డగోలుగా తమవారికి ఉద్యోగాల కల్పన. ఆ తర్వాత గేట్స్ క్లోజ్
- అసలు ఏ పరీక్ష లేకుండానే ప్రభుత్వ ఉద్యోగాలు
- అందులోనూ టీచర్ ఉద్యోగాలు ఇవ్వడం పెద్ద స్కామ్
- కొత్త జీఓలు జారీ చేయడం.. ఉద్యోగాలు ఇవ్వడం..
- ఆ వెంటనే ఆ జీఓలు రద్దు చేస్తూ మరిన్ని జీఓలు
- ఈ స్థాయిలో గతంలో ఎక్కడా అక్రమాలు జరగలేదు
- అదే బాటలో అటవీ ఉద్యోగాల భర్తీకి రంగం సిద్ధం
- డీఎస్సీ స్కామ్ బయట పడడంతో 40 ఉద్యోగాలకు బ్రేక్
- మిగిలిన ఉద్యోగాలకూ నియామకాలు చేపట్టని వైనం
- ఈ స్థాయిలో అక్రమాలు చేస్తే ప్రభుత్వ వ్యవస్థల పతనం
- ప్రజలకు వాటిపై నమ్మకం ఎలా కలుగుతుంది?
- ఉద్యోగార్థులకు తీవ్ర అన్యాయం చేయడం కాదా?
- వైసీపీ అధినేత,మాజీముఖ్యమంత్రి వైయస్ జగన్

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : డీఎస్సీ అక్రమాల్లో వెలుగులోకి మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయని.. దొంగ సర్టిఫికెట్లు, ఫ్యామిలీ ప్యాకేజీల్లా ఉద్యోగాలు ఇచ్చేశారని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫైర్ అయ్యారు. డీఎస్సీలో ఒక్కొక్కటిగా అక్రమాలు బయట పడుతున్నా వాటిని కప్పి పుచ్చుకునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని, అధికారుల ద్వారా వాటిని కవరప్ చేసుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ఏడు సార్లు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేశామంటూ అధికారుల కబుర్లు చెబుతున్నారని, అయినా అన్ని ఫేక్ సర్టిఫికెట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు.

2 పేజీలో..



## ఏడేళ్ల తర్వాత భారత్‌కు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్



బీజింగ్ : చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఏడేళ్ల విరామం తర్వాత భారత్‌లో పర్యటించనున్నారు. ఈ నెల 12, 13తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న 18వ బ్రిక్స్ సదస్సుకు ఆయన హాజరుకానున్నట్లు చైనా విదేశాంగ శాఖ గురువారం వెల్లడించింది. ప్రధాని మోడీ ఆహ్వానం మేరకు జిన్‌పింగ్ భారత్‌కు వస్తున్నట్లు తెలిపింది. ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోడీ -జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉంది. జిన్‌పింగ్ చివరిసారి గా2019 అక్టోబర్‌లో భారత్ వచ్చారు.అప్పట్లో చెన్నై సమీపంలోని మహాబలిపురంలో ప్రధాని మోడీతోఅనధికారిక శిఖరాగ్ర సమావేశం లో పాల్గొన్నారు.జిన్‌పింగ్‌తో పాటు చైనా పొలిట్‌బ్యూరో సభ్యుడు,విదేశాంగ మంత్రి వాంగ్ యి,వాణిజ్య మంత్రి వాంగ్ వెంటా వో సహా ప్రతినిధి బృందం భారత్‌కు రానుంది.చైనా వాణిజ్య మంత్రి వాంగ్ వెంటావో భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమయ్యే అవకాశం ఉంది.

## ఉత్తరాంధ్రకు వర్ష సూచన



ప్రజాభూమి ప్రతినిధి, విశాఖపట్నం: ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రానున్న రెండు రోజుల్లో ఉత్తరాంధ్రలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

2 లో

## అమెరికా వైమానిక స్థావరంపై ఇరాన్ దాడి



అమెరికా : అమెరికాపై మరోసారి ఇరాన్ విరుచుకుపడింది. జోర్డాన్‌లోని కీలక అమెరికా వైమానిక స్థావరంపై బుధవారం రాత్రి భారీ క్షిపణి దాడులు జరిపింది. దీంతో అమెరికాకు సంబంధించిన పలు యుద్ధవిమానాలు దెబ్బతిన్నట్లు సమాచారం.

2 లో

## బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టండి..

### ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

- కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం
- అసెంబ్లీ కార్యకలాపాలను బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఆరోపణ
- అధికారం కోల్పోయినా బీఆర్ఎస్ అహంకారం వీడలేదని వ్యాఖ్య
- ప్రతిపక్షాల కుట్రలను సమర్థంగా ఎదుర్కోవాలని ఎమ్మెల్యేలకు పిలుపు
- ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : ప్రతిపక్ష బీఆర్ఎస్ కుట్రలను దీటుగా తిప్పికొట్టాలని, అదే సమయంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ కమిటీ హాల్‌లో

2 లో..





## నాయకత్వంలో కొత్త ఆలోచన.. పాలనలో సరికొత్త వేగం

- న్యూ ఏజ్ గవర్నెన్స్‌తో స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన
- 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : నాయకత్వంలో కొత్త ఆలోచనా విధానంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. అమరావతిలో నిర్వహించిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో లీడర్షిప్--న్యూ ఏజ్ గవర్నెన్స్ అంశంపై ఆయన మాట్లాడారు. ప్రస్తుతం తాము లీడర్షిప్ ట్రాన్సిషన్‌లో ఉన్నామని, న్యూ లీడర్షిప్ అప్రోచ్‌తో పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నాయకత్వం అనేది సెల్ఫ్ మోటివేషన్‌తో ముడిపడి ఉంటుందని పేర్కొన్నారు. టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో ఆన్‌లైన్‌లో ఫైల్స్, డేటా లేక్ వంటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని సీఎం సూచించారు.

2 లో



## విజయ్ వ్యాఖ్యలకు స్టాలిన్ కౌంటర్

చెన్నై : తమిళనాడు ముఖ్యమంత్రి, టీవికె అధ్యక్షుడు విజయ్ చేసిన బాడీ షేమింగ్ వ్యాఖ్యలకు డిఎంకె అధ్యక్షుడు స్టాలిన్ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో పోలీసులు తనపై జరిపిన దాడిలో దవడ ఎముకలు విరిగిపోయాయని, ఆ గాయాల మచ్చలు ఇప్పటికీ ఉన్నాయని తెలిపారు.

వివరాలు 2లో..

## చిన్నారుల కోసం 21 కొత్త పోషకాహార కేంద్రాలు

- అందుబాటులోనికి రానున్న 175 పడకలు
- ప్రస్తుతం 21 కేంద్రాలు.. 340 పడకలు
- వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



ప్రజాభూమి ప్రతినిధి అమరావతి : రాష్ట్రంలో తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులకు వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయి. కొత్తగా 21 పోషకాహార పునరావాస కేంద్రాలు (ఎన్ఆర్‌సీలు) ఏర్పాటు కాబోతున్నాయి. వీటి ద్వారా 175 పడకలు అదనంగా అందుబాటులోకి రానున్నాయి. ఇందులో ఎనిమిది 10 పడకల ఎన్ఆర్‌సీలు, ఏడు 5 పడకల ఇంటిగ్రేటెడ్ ఎన్ఆర్‌సీలు, మరో ఆరు 10 పడకల కొత్త కేంద్రాలు దశలవారీగా వినియోగంలోకి రానున్నాయి. ఇవన్నీ అందుబాటులోకి వస్తే రాష్ట్రంలో ఎన్ఆర్‌సీల సంఖ్య 21 నుంచి 42కు, పడకల సంఖ్య 340 నుంచి 515కు పెరుగుతాయని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో వెల్లడించారు.

2 పేజీలో..

## తాగునీటికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం

- కలెక్టర్ల గత సదస్సులో తీసుకున్న నిర్ణయాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేస్తున్నాం
- అన్ని జిల్లాల్లో భూముల లభ్యతపై ఒక సమ గ్ర వెబ్‌సైటు రూపొందిస్తున్నాం
- ముఖ్యమంత్రికి తెలిపిన అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : అర్బన్ డేటా బేస్‌ను ఆర్టీజీఎస్‌తో అనుసంధానం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తెలిపారు. సచివాలయంలో గురువారం 8వ కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. ఈ సమావేశంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శాఖల వారిగా పురోగతి నివేదికలను సమీక్షించారు.

గత సదస్సుల్లో తీసుకున్న నిర్ణయాలు, వాటిపైన అధికారులు తీసుకున్న చర్యలకు సంబంధించి యాక్షన్ టేకెన్ రిపోర్టులపై చర్చించారు. ఇంకా పాక్షింగా పూర్తి చేయాల్సిన పనులను తక్షణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తమ తమ శాఖల్లో జరిగిన ప్రగతిని ముఖ్యమంత్రికి వివరించారు. పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ అర్బన్ డేటా బేస్‌ను ఆర్టీజీఎస్‌తో అనుసంధానిస్తున్నట్లు తెలిపారు.

2 లో

## నాయకత్వంలో కొత్త ఆలోచన..

# పాలనలో సరికొత్త వేగం

ఏఐ ద్వారా డేటాను విశ్లేషించుకుని, ఎక్కడా పొరపాట్లు జరగకుండా చూసుకుంటూ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ఉండాలని చెప్పారు. టెక్నాలజీ యుగంలో నేర్చుకోవడం నిరంతర ప్రక్రియగా మారిందని, నైపుణ్యానికి ఎంత పదును పెడితే అంత ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమంగా భారతీయ ఎంట్రప్రెన్యూర్స్ : మహిళలు--పురుషులు అనే వ్యత్యాసం గత కాలపు నినాదమని, ఇప్పుడు ఆ తేడా లేదని సీఎం చంద్రబాబు అన్నారు. బ్యూరోక్రసీకి, రాజకీయ నేతలకు వేర్వేరు నైపుణ్యాలు ఉండాల్సిందేనని పేర్కొన్నారు. ప్రతి నాయకుడూ తన బృందాన్ని ఎంత ప్రభావవంతంగా నిర్మిస్తారన్నదే ఫలితాలను నిర్ణయిస్తుందని తెలిపారు. ప్రతి రంగంలోనూ సంతృప్తి అనేదే ముఖ్యమని అన్నారు. ప్రపంచంలోనే భారతీయ ఎంట్రప్రెన్యూర్స్ అత్యుత్తమంగా ఉన్నారని, ప్రతిష్ఠాత్మక కంపెనీలకు వారే సారథ్యం వహిస్తున్నారని సీఎం చెప్పారు. ఏ వ్యవస్థలో అయినా ఇమిడిపోయే తత్వం భారతీయులదని, దానికి అనుగుణంగా మనం కూడా ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఉద్యోగ వ్యవస్థలే మారిపోతున్నాయని, అంతిమంగా క్రెడిబిలిటీ అనేదే కీలకమని స్పష్టం చేశారు. సమాజంలోని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు తమను తాము మార్చుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. గతంలో చాలా అంశాలపై దృష్టి పెట్టామని, ఇప్పుడు నాయకత్వంపైనే ఆలోచన చేయాలని నిర్ణయించామని తెలిపారు. నూతన నాయకత్వ విధానంతో పనిచేయడం ద్వారా వేగంగా ఫలితాలను సాధించడంతో పాటు స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాలను చేరుకునేందుకు ఆస్కారం ఉంటుందని సీఎం అన్నారు.

# విజయ్ వ్యాఖ్యలకు స్టాలిన్ కౌంటర్

గురువారం సోషల్ మీడియాలో విడుదల చేసిన వీడియోలో జైలులో తనకు ఎదురైన చేదు అనుభవాలను స్టాలిన్ వివరించారు. "తమ్ముడు విజయ్.. మీరు చేసిన సైగ వాస్తవమే. పోలీసుల దాడిలో నా దవడ ఎముకలు విరిగిపోయాయి. ఆ గాయాల మచ్చలు ఇప్పటికీ ఉన్నాయి" అని స్టాలిన్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం విజయ్ తన ఇంటికి మర్యాదపూర్వకంగా వచ్చిన సందర్భాన్ని గుర్తుచేశారు. అప్పట్లో ఎన్నికల ప్రచారంలో తనపై చేసిన కఠిన వ్యాఖ్యలకు విజయ్ విచారం వ్యక్తం చేశారని, తాను ఆ విషయాలను మనసులో పెట్టుకోలేదని చెప్పానన్నారు. ఇతరుల గురించి మాట్లాడేటప్పుడు హుందాతనాన్ని పాటించాలని కూడా సూచించానని తెలిపారు. "మీరు ఆ విషయాన్ని మర్చిపోయినట్లున్నారు. ముఖ్యమంత్రికి తగిన హావభావాలు, మాటతీరు అలవర్చుకుని ఇతరులకు ఆదర్శంగా నిలవాలి. మీ స్థానం ఏమిటో గుర్తించి, అందుకు అనుగుణంగా వ్యవహరించాలి" అని విజయ్‌కు స్టాలిన్ సూచించారు. పరిపాలనను సినిమా షూటింగ్‌లా, అసెంబ్లీని 'రీల్స్' తీసే వేదికగా మార్చేశారని విమర్శించారు. డిఎంకె ప్రభుత్వం నిర్మించిన వంతెనను సైతం ఫొటో షూట్‌కు ఉపయోగించుకున్నారని ఆరోపించారు. ఎమర్జెన్సీ కాలంలో తన అరెస్టు, జైలు అనుభవాలను కూడా స్టాలిన్ వివరించారు. పోలీసులు తన ఇంటికి వచ్చిన సమయంలో తాను పార్టీ పనిపై బయటకు వెళ్లినట్లు తెలిపారు. తాను తిరిగి వచ్చిన తర్వాత తన తండ్రి, అప్పటి ముఖ్యమంత్రి ఎం.కరుణానిధి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో తనను అరెస్టు చేశారని చెప్పారు. మరో తొమ్మిది మందితో కలిసి చిన్న గదిలో నిర్బంధించారని, అక్కడ మూత్ర విసర్జనకు ఒకే కుండ ఉండేదని, అదే దుర్వాసనతో కూడిన ప్రదేశంలో నిద్రించాల్సి వచ్చేదని తెలిపారు. రాత్రిళ్లు నిద్రపోకుండా పోలీసులు లాఠీలతో కొట్టడం, బూట్లతో తన్నడం చేసేవారని స్టాలిన్ చెప్పారు. ఖైదీలతోనూ తమపై దాడులు చేయించేవారని, ఆ క్రూరమైన దాడుల కారణంగానే జైలులో డిఎంకె ఎంపి చిట్టిబాబు మరణించారని పేర్కొన్నారు. "ప్రజా జీవితంలో ఉంటూ తమిళుల ప్రయోజనాల కోసం పోరాడిన వారు ఇలాంటి అమానుష దాడులను ఎదుర్కొన్నారు. మేము ఆ ఘటనలను దాటి ముందుకు సాగాం. పోరాడటం, దాని పర్యవసానాలను ఎదుర్కోవడం మాకు కొత్తేమీ కాదు. డిఎంకె చరిత్రే అలాంటిది. ఆ చరిత్రలో భాగం కావడం నాకు గర్వకారణం. నన్ను ఎవరైనా తక్కువ చేసి మాట్లాడినా ఆ చరిత్రను మార్చలేరు" అని స్టాలిన్ అన్నారు. అసెంబ్లీలో పోలీస్, అగ్నిమాపక, రక్షణ సేవల శాఖలకు నిధుల కేటాయింపుపై జరిగిన చర్చ సందర్భంగా సిఎం విజయ్, స్టాలిన్ విరిగిన దవడను సూచించేలా సైగలు చేసిన సంగతి తెలిసిందే. విజయ్ వ్యాఖ్యలపై సిపిఐ(ఎం) తీవ్రంగా ఖండించింది.

# తాగునీటికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం

ప్రభుత్వం నుంచి 15 రోజుల్లో అనుమతులు వస్తాయని వచ్చిన వెంటనే ఈ డేటాబేస్‌ను ఆర్టీజీఎస్ తో అనుసంధానిస్తామని చెప్పారు. ప్రభుత్వం వద్ద ఎంత భూములున్నాయి, జిల్లాల వారీగా ఎంతెంత భూముల లభ్యత ఉందనే దానిపై సమగ్ర వివరాలతో ఒక వెబ్ సైటును రూపొందిస్తున్నట్లు సీసీఎల్ ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మీ తెలిపారు. భవిష్యత్తు అవసరాల కోసం ఒక కామన్ స్ట్రక్చర్డ్ ల్యాండ్ బ్యాంకు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీనిద్వారా ఏపీ ప్రాంతంలో ఎంత భూమి అందుబాటులో ఉంది, ఎంత విస్తీర్ణంలో ఉంది తదితర అన్ని వివరాలు ఇందులో ప్రత్యక్షంగా తెలుసుకునే సదుపాయముంటుంది. గృహ నిర్మాణ శాఖలో గృహ నిర్మాణ పనులు ఆగిపోకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీనికి సంబంధించి ఆర్థిక శాఖతో నిరంతరం సంప్రదింపులు జరిపి గృహ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయడానికి కృషి చేస్తామని గృహ నిర్మాణ శాఖ అధికారులు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు మాట్లాడుతూ మంచినీటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, మంచినీటి సమస్యకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. దీనికోసం జిల్లాల్లో పలు అత్యవసర పనులు చేపట్టామన్నారు.

# ఉత్తరాంధ్రకు వర్ష సూచన

తీరం వెంబడి గంటకు 40-50 కి.మీ., గరిష్ఠంగా 60 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది.

మత్స్యకారులు 48 గంటల పాటు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించింది. మరోవైపు.. తెలంగాణలో కూడా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. గురువారం (సెప్టెంబర్ 10) రాష్ట్రవ్యాప్తంగా వేడి, ఉక్కపోత పరిస్థితులు కొనసాగుతూనే.. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు పలుచోట్ల అక్కడక్కడా వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

## అమెరికా వైమానిక

# స్థావరంపై ఇరాన్ దాడి

వీటిలో ఒక ఏ-10 థండర్‌బోల్ట్ విమానం నాశనం కాగా.. మరో ఎనిమిది ఎఫ్-15 యుద్ధవిమానాలు దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఇక దాడులను అడ్డుకునేందుకు అమెరికా బలగాలు 30కి పైగా పేట్రియాట్ క్షిపణులను ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఇటీవల అమెరికా ఐదు ఇరాన్ చమురు ట్యాంకర్లను ధ్వంసం చేయడంతో ఉద్రిక్తత మరింత ముదిరింది. దీనికి ప్రతీకారంగానే ఇరాన్ అమెరికా స్థావరాలు, మిత్రదేశాలపై వరుస దాడులకు దిగినట్లు తెలుస్తోంది.

# ఏడు సార్లు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ అంటూ కబుర్లు

జరగని పోటీలు, టోర్నీలు చూపి సర్టిఫికెట్లు జారీ చేశారని, అవి బోగస్ అంటూ అసోసియేషన్ల వెల్లడించినా, వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం పట్టించుకోకుండా, తమ వారికి అడ్డగోలుగా ఉద్యోగాలు ఇచ్చి, ఆ తర్వాత గేట్స్ క్లోజ్ చేశారని వెల్లడించారు. అసలు ఏ పరీక్ష లేకుండానే ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం, అందులోనూ టీచర్ ఉద్యోగాలు ఇవ్వడం పెద్ద స్కామ్ అని వైయస్ జగన్ తెలిపారు. కొత్త జీఓలు జారీ చేయడం.. ఉద్యోగాలు ఇవ్వడం.. ఆ వెంటనే ఆ జీఓలు రద్దు చేస్తూ మరిన్ని జీఓలు ఇవ్వడం.. ఈ స్థాయిలో గతంలో ఎక్కడా అక్రమాలు జరగలేదని చెప్పారు. ఇంకా అదే బాటలో అటవీ ఉద్యోగాల భర్తీకి రంగం సిద్ధం చేశారని, డీఎస్సీ స్కామ్ బయట పడడంతో 40 ఉద్యోగాలకు బ్రేక్ వేయడమే కాకుండా, మిగిలిన ఉద్యోగాలకూ నియామకాలు చేపట్టలేదని వెల్లడించారు. ఇది ఉద్యోగార్థులకు తీవ్ర అన్యాయం చేయడం కాదా? అని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైయస్ జగన్ ప్రశ్నించారు. ప్రెస్‌మీట్‌లో వైయస్ జగన్ ఇంకా ఏం మాట్లాడారంటే ..డీఎస్సీలో అంతులేని అక్రమాలు చోటు చేసుకున్నాయి. గత కొద్ది రోజులుగా ఇంకా ఇంకా బయటపడుతున్న వాస్తవాలు నివ్వెరపోయేలా ఉన్నాయి. ఆ స్థాయిలో ఆధారాలు బయటకు వస్తున్నాయి. తవ్వే కొద్దీ అక్రమాలు కనిపిస్తున్నాయి. దీంతో చంద్రబాబునాయుడుగారిలో బీపీ పెరుగుతోంది. అది ఏ స్థాయిలో ఉందంటే, ఎవరైనా ఆధారాలు గనుక చూపించి ఇవిగో ఆధారాలు అంటే కేసులు పెట్టడం, జైలులో వేస్తామని బెదిరించడం జరుగుతోంది. ఇందులో చివరకు జర్నలిస్టులను కూడా వదలడం లేదు. అసలు జర్నలిజం అంటేనే తప్పులు జరిగిన చోట ఆధారాలతో సహా చూపించగలగడం. కానీ జర్నలిస్టులను సైతం వదలకుండా వాళ్ళ మీద కూడా కేసులు పెడుతున్నారు. మరోవైపు సోషల్ మీడియాలో ఎవరైనా వాటిని చూపించి ప్రశ్నిస్తే వారి అకౌంట్లు బ్లాక్ చేస్తున్నారు. ఇది కచ్చితంగా అప్రజాస్వామిక చర్య. ప్రజాస్వామ్యాన్ని ఎలా ఖూనీ చేస్తున్నారనడానికి ఇవన్నీ అద్దం పడుతున్నాయి. డీఎస్సీ స్కామ్‌కు సంబంధించి గత ప్రెస్‌మీట్‌లో నేను అడిగిన వాటిలో ఒక్క ప్రశ్నకు కూడా వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పలేదు. చంద్రబాబునాయుడు కానీ, ఆయన కుమారుడు కానీ వాటిపై స్పందించలేదు. అవన్నీ డీఎస్సీ స్కామ్ పునాదులు. అందుకే ఆ ప్రశ్నలు మళ్లీ సంధిస్తున్నాను. ఇప్పుడైనా సమాధానం చెబుతారా? అంటే ఉద్దేశపూర్వకంగా కేసును పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు అని చెప్పడానికి ఇవన్నీ ప్రత్యక్ష ఉదాహరణలు. నేను అడిగినవన్నీ చాలా సింపుల్ ప్రశ్నలు. ఆరేళ్ల పిల్లాడికైనా కూడా అర్థమవుతాయి. అయినా వాటికి ఔనా, కాదా అన్న సమాధానం మాత్రం రాదు. ఈ వెన్నుపోటు పార్టీ నాయకుడు, ఆయన కుమారుడు తప్పు చేశారు. దాన్ని బుల్డోజ్ చేస్తున్నారు. లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. అయినా ఏ మాత్రం కూడా పశ్చాత్తాపం లేదు. ఇప్పుడు ఈ డీఎస్సీ స్కామ్‌లో వరసగా కేస్ స్టడీలు బయటకు వస్తున్నాయి. అవి చూస్తుంటే రోమాలు నిక్క బొడుచుకుంటున్నాయి. పై నుంచి ఆదేశాలు. కింద అవినీతి వ్యవహారాలు. అలా వ్యవస్థ మీద నమ్మకం లేకుండా పోతోంది. బాబు స్కామ్ జాబితాలో ఇది ఒక ఆణిముత్యంలా మిగిలిపోతుంది. నిరుద్యోగ యువతను నట్టేట ముంచిన స్కామ్‌గా చిరస్థాయిగా నిల్చిపోతుంది. ఏ పరీక్ష రాయకుండానే, వీళ్లే స్పోర్ట్స్ సర్టిఫికెట్స్ ఇవ్వడం, మళ్లీ వాళ్లే వాటిని కన్ఫామ్ చేయడంతో పాటు, వాటి ఆధారంగా ఉద్యోగాలు ఇచ్చారు. ఇంకా కొన్ని చూస్తే, జరగని పోటీలు జరిగినట్లు చూపారు. ఇంకా వాటిలో అద్భుత పనితీరు చూపినట్లు కూడా సర్టిఫికెట్లు ఇచ్చారు. అలా పైస్థాయి నుంచి ఆదేశాలతో కిందిస్థాయి వరకు కుమ్మక్కై ఒక మోడస్ ఆపరాండి ప్రకారం ఈ పోస్టులన్నిటిని కూడా భర్తీ చేశారు. అలా ఈ స్కామ్ చేశారు. అసలు ఈ కేసును సీబీఐకి ఎందుకివ్వాలి అంటే, ఆ స్థాయిలో అక్రమాలు జరిగాయి. యథేచ్ఛగా ఫేక్ స్పోర్ట్స్ సర్టిఫికెట్లు జారీ చేశారు. ఇందులో అంతులేని అక్రమాలు చేశారు. ఈ డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో 372 మందిని నియమిస్తే, ఒక్క జూడో కేటగిరీలోనే మొత్తం 39 మందికి పరీక్ష లేకుండానే పోస్టింగ్ ఇచ్చారు. వారిలో కొందరు సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూడో ఛాంపియన్‌షిప్ 2013లో ఖమ్మంలో జరిగినట్లు, వాటిలో తాము పాల్గొన్నట్లు సర్టిఫికెట్లు పెట్టారు. అయితే ఆ పోటీలు తాము నిర్వహించలేదని, అవి అసలు జరగలేదని జిల్లా జూడో అసోసియేషన్, తెలంగాణ జూడో అసోసియేషన్ స్పష్టంగా చెప్పాయి. ఆ తేదీల్లో తామసలు ఏ పోటీలు నిర్వహించలేదని తేల్చి చెప్పాయి. ఇక్కడ ఏపీ జూడో అసోసియేషన్ అధ్యక్షుడు మంత్రి నారా లోకేష్ తోడల్లుడు, విశాఖ ఎంపీ భరత్. అంటే దొంగ సర్టిఫికెట్లు సృష్టించడం, వాటి ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం. ఇవన్నీ సాక్ష్యాలు, ఆధారాలతో చూపుతున్నాం. విశాఖలో ఏ పరీక్ష రాయకుండానే, యోగేశ్వరరావు అనే అభ్యర్థికి స్పోర్ట్స్ కేటగిరీలో ఎస్‌జీటీ పోస్టు ఇచ్చారు. ఆయనకు ఒక్కడికే కాకుండా ఆయన చెల్లికి కూడా అదే కేటగిరీలో ఉద్యోగం ఇచ్చారు. ఇది ఫ్యామిలీ ప్యాకేజీ. నల్లగొండలో జరిగిన 23వ సీనియర్ సౌత్ నేషనల్ ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీల్లో (2009) యోగేశ్వరరావు ఫస్ట్ ప్లేస్‌లో రాగా, ఆయన చెల్లి సెకండ్ ప్లేస్‌లో వచ్చినట్లు సర్టిఫికెట్లు ఇచ్చారు. అయితే వీరు అసలు విజేతల జాబితాలో లేరని, తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ప్రకటించింది. ఆ మేరకు వివరాలు కూడా అసోసియేషన్ వెల్లడించింది. అంటే ఈవెంట్స్ ఎక్కడెక్కడ జరిగాయో కనుక్కొని, ఆ మేరకు దొంగ సర్టిఫికెట్స్ పుట్టించారు. మళ్లీ ఇచ్చిన ఆ ఉద్యోగాలన్నీ వెరిఫికేషన్ ప్రాసెస్ అయిన తర్వాతే, అది కూడా ఒకసారి కాదు.. ఏడుసార్లు వెరిఫికేషన్ తర్వాతే ఇచ్చామని, ఐఏఎస్ ఆఫీసర్లతో చెప్పించారు. బసవేశ్వరరావు స్పోర్ట్స్ కోటాలో జాబ్ పొందిన అభ్యర్థి. గుడివాడలో జరిగిన 49వ సీనియర్ ఖోఖో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నట్లు ఆయన సర్టిఫికెట్ దాఖలు చేస్తే, అది ఫేక్‌ది అని ఆంధ్ర ఖోఖో అసోసియేషన్, శాప్ అధికారులకు లేఖ ఇస్తే, దాన్ని పక్కన పడేశారు. చక్కగా ఉద్యోగం ఇచ్చారు. ఎందుకంటే, పై నుంచి ఫోన్. డీల్ కుదిరింది. కాబట్టి ఉద్యోగం ఇచ్చారు.

మరి ఏడుసార్లు ఏం వెరిఫికేషన్ చేశారు!.అసలు ఏ స్థాయిలో స్కామ్స్ జరుగుతున్నాయనేది ఒకసారి గమనించమని కోరుతున్నా. పోటీ పరీక్షల లక్షల మంది పిల్లలు ప్రిపేర్ అవుతారు. డీఎస్సీ కానీ, ఏపీపీఎస్సీ కానీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ కానీ ఏదైనా సరే లక్షల మంది పిల్లలు ప్రిపేర్ అవుతారు. సంవత్సరాల తరబడి కష్టపడతారు. కోచింగ్ కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసుకుంటారు. అది వాళ్ళ కుటుంబాల మీద పడే బర్డెన్. అంత కష్టపడితే చివరికి ఏం కనిపిస్తోంది?. స్కామ్‌ల తో ఇష్టారాజ్యంగా వీళ్లకు నచ్చిన వాళ్లకు పోస్టులు లంచాలు తీసుకొని ఇస్తున్నారు. అలా స్కామ్‌లు చేస్తున్నారు. నేను అడుగుతున్నా. పరిస్థితి ఇలా ఉంటే, ప్రభుత్వం మీద, వ్యవస్థల మీద ఎవరికైనా నమ్మకం ఎలా ఉంటుందని? ఎలా వస్తుంది అని? అందుకే దీన్ని మార్చాలి. వ్యవస్థలోకి మార్పు తీసుకొని రావాలి. అది జరగాలి అని అంటే ఎలా జరుగుతుంది? డీఎస్సీ స్కామ్‌పై సీబీఐ విచారణ జరగాలి. విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి. అప్పుడే అది సాధ్యం. వ్యవస్థను గట్టిగా మేము కాపాడడానికే ఉన్నాము అన్న మెసేజ్ పంపించలేకపోతే ఎలా జరుగుతుంది? లేదంటే ఏమవుతాయి? క్రాక్‌లు రాక తప్పవు. వీళ్ళ మెడలు వంచక తప్పదు. కచ్చితంగా అదే జరుగుతుంది. చంద్రబాబు తన మీద కేసులు తాను కొట్టేయించుకుంటున్నాడు. ఎందుకంటే అవన్నీ నిజం కాబట్టి. ఇప్పుడు కూడా డీఎస్సీ కేస్ నిర్వీర్యం చేసే పని చేస్తున్నాడు. అయినా స్కిల్ కేసులో తనకు క్లీన్‌చిట్ వచ్చిందని చంద్రబాబు చెప్పుకోవడం దౌర్భాగ్యం అని వైయస్ జగన్ ఆక్షేపించారు.

## చిన్నారుల కోసం 21 కొత్త పోషకాహార కేంద్రాలు

ఇంతకు ముందు మంజూరైన ఎనిమిది 10 పడకల కేంద్రాలు అల్లూరి సీతారామరాజు జిల్లాలో అరకు, ముంచింగిపుట్, చింతపల్లి, అనకాపల్లి, బాపట్ల, నంద్యాల, సున్నిపెంట; పల్నాడు జిల్లాలో నరసరావుపేటలో రానున్నాయి. ఒక్కో కేంద్రంలో 10 పడకలు చొప్పున మొత్తం 80 పడకలు అందుబాటులోకొస్తాయి. వీటిలో అరకు, నంద్యాల కేంద్రాల్లో పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. త్వరలో ఇవి వినియోగంలోకొస్తాయి. ముంచింగిపుట్‌లో సివిల్ పనులకు టెండర్ ప్రక్రియలో ఉంది. చింతపల్లిలో కొత్త భవనం నిర్మాణంలో ఉంది. అనకాపల్లిలో పనులు జరుగుతున్నాయి. గిరిజన ప్రాంతాల్లో పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారుల కోసం 7 ఇంటిగ్రేటెడ్ ఎన్ఆర్‌సీలు ఏర్పాటు చేస్తున్నారు. పోలవరం ప్రాంతంలోని అడ్డతీగల, వై.రామవరం, పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు, పాలకొండ, బద్రగిరి, కురుపాం, చినమేరంగిలో ఇవి రానున్నాయి. ఒక్కో కేంద్రంలో ఐదు పడకలు చొప్పున మొత్తం 35 పడకలు ఉంటాయి. అడ్డతీగల, వై.రామవరం కేంద్రాలను త్వరలో ప్రారంభించనున్నారు. కొత్త కేంద్రాల వల్ల తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకు వారి ప్రాంతానికి దగ్గర్లోనే చికిత్స అందుతుంది. పైవాటికి అదనంగా 2026-27 ఆర్థిక సంవత్సరంలో మరో ఆరు 10 పడకల ఎన్ఆర్‌సీలను ప్రభుత్వం మంజూరు చేసింది. అన్నమయ్య జిల్లా మదనపల్లె, చిత్తూరు, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం, కృష్ణా జిల్లా మచిలీపట్నం, శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం, పశ్చిమగోదావరి జిల్లా తణుకులో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో కేంద్రంలో 10 పడకలు చొప్పున మరో 60 పడకలు అందుబాటులోకొస్తాయి. 10 పడకల ఎన్ఆర్‌సీకి ఒక వైద్యాధికారి, ఒక పోషకాహార సలహాదారు, ఒక స్టాఫ్ నర్స్, ఒక వంట/సంరక్షణ సిబ్బంది, ఒక క్లీనర్ కమ్ అటెండర్‌ను మంజూరు చేశారు. 20 పడకల కేంద్రానికి ఇద్దరు వైద్యాధికారులు, ఇద్దరు పోషకాహార సలహాదారులు, ఇతర సిబ్బంది ఉంటారు. ఎన్ఆర్‌సీలకు 2026-27లో మౌలిక వసతులు, సిబ్బంది సామర్థ్యం పెంపు, ఆశా కార్యకర్తల ప్రోత్సాహకాలు, నిర్వహణ ఖర్చుల కోసం మొత్తం రూ.4.42 కోట్లు కేటాయించారు. 2024-25లో రూ.3.75 కోట్లు, 2025-26లో రూ.3.56 కోట్లు కేటాయించారు. మానవ వనరుల కోసం ఏడాదికి రూ.12.22 కోట్లు మంజూరు చేశారు. ఐదేళ్లలోపు తీవ్ర పోషకాహార లోపం (ఎస్ఏఎం)తో పాటు వైద్య సమస్యలు ఉన్న చిన్నారులకు ఎన్ఆర్‌సీల్లో ప్రత్యేక వైద్యం, పోషకాహారం అందిస్తున్నారు. ఈ కేంద్రాల్లో చికిత్స పొందుతున్న పిల్లల్లో అత్యధికులు ఆరోగ్యంగా కోలుకుంటున్నారు. 2024-25లో 5,961 మంది చిన్నారులు చేరగా.. 5,878 మంది కోలుకుని డిశ్చార్జి అయ్యారు. వీరి శాతం 98.60గా ఉంది. 2025-26లో 6,195 మంది చేరగా.. 6,168 మంది కోలుకున్నారు. 2026 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 2,492 మంది చేరగా.. 2,462 మంది కోలుకున్నారు. ఈ కాలంలో 98.80 శాతంగా నమోదైంది.

## బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొట్టండి..

మొదటి పేజీ తరువాయి

**ఆయన అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ శాసనసభాపక్ష (సీఎల్పీ) సమావేశంలో ఈ మేరకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తయిన సందర్భంగా, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. అయితే, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ సభా కార్యకలాపాలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. అధికారం కోల్పోయినా బీఆర్ఎస్ నేతల్లో అహంకారం తగ్గలేదని ఆయన వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ సభ్యులు పోలీసులు, ప్రజాప్రతినిధులను దూషించడమే కాకుండా, మహిళా అధికారుల ముందే టీ-షర్టులు తీసి అసభ్యంగా ప్రవర్తించారని ముఖ్యమంత్రి ఆరోపించారు. స్పీకర్‌పై అత్యంత అభ్యంతరకర భాషను ఉపయోగిస్తూ, సభా కార్యక్రమాలకు విఘాతం కలిగించారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వంపై జరుగుతున్న కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లిన వారిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు. ప్రతిపక్షాల కుతుంత్రాలను బలంగా తిప్పికొట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలందరూ తప్పనిసరిగా అసెంబ్లీకి హాజరై, చర్చల్లో చురుకుగా పాల్గొనాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సూచించారు.**

# వాస్తవాలే చెప్పాలి

మొదటి పేజీ తరువాయి

రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ మొత్తంగా 12 గంటలు జరుగుతుంది... ఇది చాలా కీలకం. సమస్యను దాచిపెడితే పెద్దది అవుతుంది... ఓపెన్‌గా చర్చిస్తే పరిష్కారం లభిస్తుంది. సాధారణ పరిపాలన కాదు... ప్రజలు మెచ్చే సుపరిపాలన కావాలి. శాఖలు పోటీ పడాలి. జిల్లాలు పోటీ పడాలి. సెక్రటరీలు పోటీ పడాలి, కలెక్టర్లు పోటీ పడాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ షేర్ చేసుకుందాం...బెస్ట్ పాలసీలు అమలు చేద్దాం. వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్-వన్ మిషన్... అదే స్వర్ణాంధ్ర."అని ముఖ్యమంత్రి అన్నారు.

**టీమ్ సక్సెస్‌తోనే అభివృద్ధి :** "ఈసారి లీడర్‌షిప్ అంశంపై కలెక్టర్ల సదస్సులో ప్రత్యేకంగా చర్చించాలి. కొన్ని చోట్ల లీడర్‌షిప్ లోపం ఉంది. ఉద్యోగుల సామర్థ్యం పెంపు కోసం వివిధ కోర్సులు కూడా నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకూ 1.50 కోట్ల కోర్సులను సామర్థ్యాలను పెంచేందుకు నిర్వహించాం. డీప్ టెక్ గవర్నెన్స్ ఉంటే అనూహ్యమైన ఫలితాలను సాధించేందుకు అవకాశం ఉంది. టెక్నాలజీని వినియోగించడం ద్వారా డేటా లేక్, అవేర్ లాంటి వ్యవస్థలతో నిర్ణయాల్లో వేగం పెరగాలి... సేవల్లో నాణ్యత పెంచాలి. గతంలో 50 ఏళ్లలో చేసే అభివృద్ధిని ఇప్పుడు 10-15 ఏళ్లలోనే సాధించేందుకు ఆస్కారం ఉంది. మనకు వనరులు ఉన్నాయి. టెక్నాలజీ అందుబాటులో ఉంది. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా 27 నెలల్లో రాష్ట్ర ఆర్థికవ్యవస్థను గాడిన పెట్టాం. రూ.1.40 లక్షల కోట్లు సంక్షేమానికి, రూ.1.50 లక్షల కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశాం. రాయలసీమ రైజింగ్, కోస్తాంధ్ర భవిష్యత్ కొత్త పుంతలు, ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు పేరిట ప్రగతి కార్యక్రమాలు చేపట్టాం. హంద్రీనీవా, వెలిగొండ ఫేజ్ -1, పోలవరం ఎడమ కాలువ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాజెక్టులు పూర్తిచేశాం. పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి నాటికల్లా పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డును పూర్తి చేసి గుంటూరు, విజయవాడకు రాజధానిని కనెక్ట్ చేశాం. ఎకనామిక్ టైమ్స్ పత్రిక సీఈఓ టూ వాటర్‌మాన్ అంటూ కథనం రాసింది. సంతోషం కలిగింది. గ్లోబల్ డ్రీమ్ కేబినెట్లో నా పేరు వచ్చినప్పుడు, సీఈఓ సీఎం అన్నప్పుడు కూడా నేను ఇంత ఆనందించలేదు. రాష్ట్రంలోని భౌగోళిక అసమానతల కారణంగా కొన్ని ప్రాంతాల్లో నీటి ఒత్తిడి ఉంది... దానిని సరిచేస్తూ నీటిని ఆయా ప్రాంతాలకు నీటిని ఇవ్వగలిగితే కలిగే సంతోషం వేరు. గోదావరి- కావేరీ- మహానది- గంగా లాంటి నదులు అనుసంధానమై వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తే భారత అభివృద్ధి అన్ స్టాపబుల్. ఈ నీటి భద్రత, సంరక్షణా చర్యల్ని గుర్తించి వాటర్ మాన్ గా పేరు పెట్టినందుకు సంతోషంగా ఉంది. 36 ప్రాజెక్టులు చేపట్టేందుకు క్యాలెండర్ కూడా ఇచ్చాం. వాటిని పూర్తి చేయాల్సిన బాధ్యత అందరి మీద ఉంది. ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం అధికారుల తోడ్పాటుతో ఈ విజయాలను సాధించగలిగాం. ఇప్పటి దాకా సాధించిన ఏ ఒక్కరి వల్లో సాధ్యం కాలేదు.. మంత్రులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు.. ఇలా అందరి వల్ల సాధ్యమైంది.. ఈ విజయం టీమ్ సక్సెస్." అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**అవకాశాలను అన్ లాక్ చేయండి... అభివృద్ధి సాధించండి :** "మనకు ఉన్న అవకాశాలను అన్‌లాక్ చేయగలిగాం. ప్రతి శాఖలోనూ సంస్కరణలు తీసుకువచ్చాం. ప్రతి జిల్లాలోనూ 25 టాప్ ప్రాజెక్టులను గుర్తించాలి... నియోజకవర్గానికి 10-15 ప్రాజెక్టులను ప్రాధాన్యతగా గుర్తించి అభివృద్ధి చేయాలి. జిల్లాల్లో గ్రోత్ ఇంజన్లను గుర్తించి దానికి అనుగుణంగా సంపద, ఆదాయాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలి. కోనసీమ కొబ్బరికి, వరికి ఫేమస్ కానీ ఇప్పుడు ఆదాయంలో వెనుకపడింది. నూతన ఆదాయ మార్గాల్ని అన్వేషించాలి. కొత్త అవకాశాలను అందిపుచ్చుకుని ఏలూరు జిల్లా ఇప్పుడు అత్యుత్తమ జిల్లాగా మారింది. అందుకే అవకాశాలను అన్ లాక్ చేయాలని పదేపదే చెబుతున్నాను. ప్రతిస్పందించే పాలన ద్వారా సుపరిపాలన అందించాలి. క్షేత్రస్థాయిలో ప్రజలను కలవాలి. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కారంపై సత్వరం స్పందించాలి. జిల్లా కలెక్టర్లుగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి... మంచి జ్ఞాపకాలను మిగుల్చుకోవాలి. మా హయాంలో పలానా జిల్లాలో ఈ పని చేశామని ప్రతి కలెక్టర్ గర్వంగా చెప్పుకునేలా పనిచేయాలి. రియాక్టివ్ గవర్నెన్స్ కంటే ప్రో యాక్టివ్ గవర్నెన్స్ ఉండాలి. ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయంటే అంటే అభివృద్ధి-పాలన పెండింగ్ లో ఉన్నట్టే. ప్రభుత్వ సేవలు సక్రమంగా అందినప్పుడే ప్రజల నుంచి సానుకూల స్పందన ఉంటుంది. నాకు పరిపాలన కంటే సుపరిపాలన ముఖ్యం. మంత్రులు, అధికారులు, కలెక్టర్లు ప్రభుత్వ సేవలు అందించే విషయంలో.. అభివృద్ధి సాధించే విషయంలో పోటీ పడాలి."అని ముఖ్యమంత్రి వివరించారు.

**నెలవారీ నివేదికలతో అభివృద్ధి ప్రయాణం :** "ప్రతి నెలా ఆర్థిక నివేదికను విడుదల చేసి ఎప్పటికప్పుడు లక్ష్యాలను బేరీజు వేసుకుంటున్నాం. ప్రతి మూడు నెలలకూ జీఎస్డీపీని కూడా లెక్కించి ప్రగతిలో ఎక్కడ ఉన్నామో చూస్తున్నాం. 2022-23 బేస్ ఇయర్ గా ప్రస్తుత ధరలకు అనుగుణంగా 13.44 శాతం వృద్ధి రేటు నమోదైంది. తయారీ రంగంలోనూ అభివృద్ధి నమోదు అయ్యింది. జీఎస్టీ వసూళ్లు కూడా గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది రూ.25,450 కోట్ల మేర పెరిగాయి. రెవెన్యూ శాఖలో సంస్కరణల్ని అమలు చేస్తున్నాం. 120 ఏళ్ల నాటి భూ సమస్యల్ని కూడా పరిష్కరిస్తున్నాం. 1908 నుంచి అమలాపురంలో గ్రౌండ్ రెంట్ భూముల విషయంలో నిర్ణయం తీసుకుని 1,416 మందికి పట్టాలు ఇచ్చాం. 2027 నాటికి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేసే బాధ్యత మనందరిది. పాలన అంటే గుడ్డిగా పనిచేయటం కాదు. వినూత్న ఆలోచనలు చేయాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ అనుసరించాలి. బెస్ట్ పాలసీలు తెచ్చి ప్రభుత్వ సేవలను సులభతరం చేయాలి. కొత్త ఆలోచన- కొత్త ఆవిష్కరణలతో అంతా కలిసి పనిచేద్దాం. ప్రస్తుతం 13.44 శాతం వృద్ధి నమోదైంది. దీనిని 15 శాతం దిశగా తీసుకెళ్దాం." అని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

**ఇద్దరు మహిళా అధికారులక ు సీఎం ప్రశంసలు :** "కొందరు వ్యక్తులు ఫేక్ ప్రచారంతో సమస్యలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. వేగంగా స్పందిస్తే దానికి కౌంటర్ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. సరైన సమయంలో స్పందించకపోతే ఆ శిక్ష ప్రభుత్వానికి పడుతుంది. కొందరు రాజకీయాలు చేస్తూ తప్పు దోవ పట్టించే ప్రయత్నం జరుగుతోంది. డీఎస్సీ-2025లో ఎక్కడా తప్పు జరగలేదు. స్పోర్ట్స్ కోటాలో నిబంధనల ప్రకారమే ఉద్యోగాలిచ్చాం. కానీ కొందరు అదే పనిగా ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు. దీనిపై ఇద్దరు మహిళా అధికారులు చక్కగా స్పందించి కౌంటర్ ఇచ్చారు... వారిని అభినందిస్తున్నా. ఉద్యోగాలు వచ్చిన ఉపాధ్యాయులు కొండారెడ్డి బురుజు, విజయవాడ అంబేద్కర్ విగ్రహం, విశాఖ బీచ్ రోడ్డులో ఆరోపణలకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. దుష్ప్రచారం ఆపకపోతే వారి పార్టీని బంగాళాఖాతంలో కలుపుతామని నినదించారు. గత ప్రభుత్వం నిర్వాకంతో మార్కెట్టులోకి వచ్చిన జే బ్రాండ్ మద్యం వల్ల 30 వేల మంది చనిపోయారు. వారి ఆరోగ్యం కూడా దెబ్బతింది. కల్తీ బ్రాండ్లన్నీ రద్దు చేసి పారదర్శకంగా విక్రయాలు జరిగేలా చూస్తున్నాం. విద్యుత్ టారిఫ్ పెంచకుండా నాణ్యమైన విద్యుత్ పంపిణీ చేస్తున్నాం. ఈ ఏడాది తీవ్రమైన ఎల్ నినో కారణంగా నీటి భద్రత ఓ సవాలుగా మారింది. 54 శాతం లోటు వర్షపాతం ఈసారి రాష్ట్రంలో నమోదైంది. గతేడాది ఇదే సమయానికి రిజర్వాయర్లలో 85 శాతం నీటి నిల్వలు ఉంటే ఈసారి మాత్రం 57 శాతం మాత్రమే ఉన్నాయి. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పోలవరం లాంటి ప్రాజెక్టులు పూర్తి కాలేదు. కేంద్ర ప్రాయోజిత పథకాలైన జల్ జీవన్ లాంటి మిషన్ను గత ప్రభుత్వం సరిగ్గా వినియోగించుకోలేదు. అవి చేసి ఉంటే నీటి భద్రతకు ఆస్కారం ఉండేది. ప్రతీ ఇంటికీ కుళాయి ద్వారా నీరివ్వగలిగే వాళ్లం. తాగు నీటి సరఫరా విషయంలో ఎలాంటి రాజీ లేదు. పీఎండీఎస్, ప్రకృతి సేద్యం ద్వారా ప్రతీ ఎకరానూ సాగులోకి తీసుకురావాలి. సంక్షోభంలోనే కలెక్టర్ల నాయకత్వం వెలుగు చూడాలి."అని సీఎం చంద్రబాబు అన్నారు.

**సీఈఓ టు వాటర్ మ్యాన్ :** ఎకనమిక్ టైమ్స్ లో వచ్చిన వాటర్ మ్యాన్ ఆర్టికల్ గురించి కలెక్టర్ల కాన్ఫరెన్సులో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. సాగునీటి రంగంలో సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిని అభినందిస్తూ కలెక్టర్ల కాన్ఫరెన్సులో స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..."నీటి వనరుల రంగంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం సాధించిన విజయాలను దేశం గుర్తించింది. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువల ద్వారా నీటి విడుదల గురించి వివిధ రాష్ట్రాల్లో చర్చ జరుగుతోంది. ఈ నిశ్శబ్ద పురోగతి వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నారు. మొదటి కలెక్టర్ల కాన్ఫరెన్సులోనే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు నీళ్లు ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. అందుకే హంద్రీనీవా, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ద్వారా నీళ్లు ఇవ్వగలిగాం. ఉమ్మడి రాష్ట్రంలో ఇజ్రాయెల్ నుంచి డ్రిప్ టెక్నాలజీని తీసుకువచ్చి రాష్ట్రంలో అమలు చేశాం. గతంలో రూ.16 మీటరు డ్రిప్ పైప్ ఖరీదు. ఇప్పుడు 30 ఏళ్ల ద్రవ్యోల్బణం తర్వాత రూ.1.60 పైసలకే దొరుకుతోంది. రాయలసీమ జిల్లాల్లో డ్రిప్ ద్వారా చేసిన సాగు, సృష్టించిన సంపదే దీనికి ఉదాహరణ. పట్టిసీమ ప్రాజెక్టును కొందరు వ్యతిరేకించారు. కానీ ఆదే ప్రాజెక్టు నుంచి ఇప్పటి వరకూ 500 టీఎంసీల నీటిని తరలించగలిగాం. ప్రకాశం బ్యారేజీని 200 సార్లు ఇప్పటి వరకూ నింపగలిగాం. డెల్టా ప్రాంతానికి నీరు ఇచ్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబు సృష్టించిన నిశ్శబ్ద నీటి ప్రయాణాన్ని రాష్ట్ర ప్రజలు, దేశం కూడా గుర్తించింది. రైతుల గురించి సీఎం పడుతున్న నిరంతర తపనను ఎకనమిక్ టైమ్స్ పత్రిక వాటర్ మాన్ గా ఆయన్ను కీర్తిస్తూ కథనం రాసింది. ఇది సీఎం సాధించిన విజయం.. ముఖ్యమంత్రి విజయంలో ఏపీ అభివృద్ధి ఉంది." అని మంత్రి అన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్సులో మంత్రులు, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా
శుక్రవారం, సెప్టెంబర్ 11, 2026


# నందిగామలో ఈ నెల 11న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం



**నందిగామ నియోజకవర్గ ప్రజలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలి**

**జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
"ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు పర్యటనలు" కార్యక్రమంలో భాగంగా నందిగామ నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని సెప్టెంబర్ 11వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు.

నందిగామ మధిరరోడ్డులోని ఆర్.ఎస్ గార్డెన్స్ నందు ఉదయం 10.00 గంటల నుంచి ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గ పరిధిలోని ప్రజల నుంచి అధికారులు అర్జీలను స్వీకరించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుంచి సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నారని కలెక్టర్ తెలిపారు.

నందిగామ నియోజకవర్గ ప్రజలు ఈ ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ కోరారు.

# అమృత అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా అన్నసమారాధన


**ప్రతి అమావాస్యకూ వేలాదిమందికి భోజన వితరణ ఘంటసాల మురళి స్వామి**

**వినాయక చవితి పందిళ్లలో ఆధ్యాత్మికతకే ప్రాధాన్యం ఇవ్వాలి సనాతన ధర్మ విశిష్టతను భావితరాలకు అందిద్దాం గడ్డం రాజు**



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
స్థానిక కోనేరు సెంటర్లో దాతల సహకారంతో అమృత అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో వేలా ది మందికి అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమితి ప్రతినిధి ఘంటసాల మురళి స్వామి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఘంటసాల మురళి స్వామి మాట్లాడుతూ — అమృత అయ్యప్ప సేవా సమి తి ఆధ్వర్యంలో ప్రతి అమావాస్యకు వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. రాబోయే వినాయక చవితి ఉత్సవాల్లో వింత పోకడలకు పోకుండా, పందిళ్లలో మన వేద సంస్కృతిని, ఆధ్యాత్మికతను చాటేలా చాగంటి కోటేశ్వరరావు గారి ప్రవచనాలు, భక్తి గీతాలు మాత్రమే భక్తులకు వినిపించేలా కమిటీ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డం రాజు మాట్లాడుతూధర్మరక్షణే పరమావధి: 'ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే' అన్న భగవద్గీత సారాంశం ప్రకారం లోకకళ్యాణం కోసం శ్రీమహావిష్ణువు త్రేతా యుగంలో రాముడి గా, ద్వాపరయుగంలో కృష్ణుడిగా అవతరించారని గుర్తుచేశారు.ఆదర్శ మూర్తి శ్రీరాముడు: ఏకపత్నీవ్రతుడిగా, ఉత్తమ కుమారుడిగా, సోదరుడిగా, రాజుగా మరియు త్యాగమూర్తిగా శ్రీరామచంద్రుని జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు.భగవద్గీత పఠనం ఆవశ్యకం: శ్రీకృష్ణ పరమాత్ముడు అర్జునుడికి బోధించిన భగవద్గీతను ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాలని, పిల్లలకు కూడా దాని విశి ష్టతను నేర్పించాలని పిలుపునిచ్చారు. సనాతన ధర్మాన్ని, హైందవ సంస్కృతిని కాపాడుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంద న్నారు.ఈ కార్యక్రమంలో అమృత అయ్యప్ప సేవా సమితి సభ్యులు కోక సత్యనారాయణ, కోన ప్రసాద్, సూరిబాబు, పాకలపాటి శివ, మహారెడ్డి సత్యనారాయణ, గుడ్లవల్లేరు చంద్రశేఖర్, భక్తులు, అన్నప్రసాద వితరణ సేవకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు



**డప్పు కళాకారులు, చర్మకారుల పింఛన్లకు స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డుల ద్వారా దరఖాస్తులు**

ప్రజాభూమి,మచిలీపట్నం ప్రతినిధి:
డప్పు కళాకారులు, చర్మకారులకు మంజూరు చేసే పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే వారు సాంఘిక సంక్షేమ కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేదని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ షాహిద్ బాబు తెలిపారు. అర్హులైన వారు స్వీయ ధృవీకరణతో తమ సమీపంలోని స్వర్ణ గ్రామం లేదా స్వర్ణ వార్డు సచివాలయం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు.గ్రామీణ ప్రాంతాల్లో దరఖాస్తుదారుల వివరాలను సంబంధిత డిజిటల్ అసిస్టెంట్ నమోదు చేసి, పింఛన్ దరఖాస్తును ఆన్‌లైన్‌లో సమర్పిస్తారని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ ద్వారా దరఖాస్తులను ఆన్‌లై న్‌లో నమోదు చేస్తారని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో నమోదైన దరఖాస్తులను సంబంధిత వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ (రూరల్), వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ (అర్బన్) పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ అధికా రులు నిబంధనల ప్రకారం దరఖాస్తులను పరిశీ లించి, అర్హత నిర్ధారణకు క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహిస్తారని వివరించారు.క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అర్హులైన దరఖాస్తులను తదు పరి ప్రక్రియ కోసం సంబంధిత ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్‌కు పంపిస్తారని షాహిద్ బాబు తెలిపారు. పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునే వారు సాంఘిక సంక్షేమ కార్యాలయాలకు వచ్చి సమయం వృథా చేసుకోవాల్సిన అవసరం లేదని, తమకు సమీపంలోని స్వర్ణ గ్రామం లేదా స్వర్ణ వార్డు సచివాలయాన్ని సంప్ర దించి స్వీయ ధృవీకరణతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు, పరిశీలన, క్షేత్రస్థాయి ధృవీకరణ తదితర ప్రక్రియలను సంబంధిత అధికారులు నిర్దేశిత విధానం ప్రకారం నిర్వహిస్తారని తెలిపారు. ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైతే గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణ గ్రామ సచివాలయంలోని వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌ను, పట్టణ ప్రాంతాల్లో స్వర్ణ వార్డు సచివాలయంలోని వార్డు వెల్ఫేర్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీని సంప్రదించాలని ఆయన కోరారు.



# కొక్కిలిగడ్డ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు చైతన్యం ప్రోగ్రాం పై అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ
కృష్ణా జిల్లా ఎస్పి విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు అవనిగడ్డ డి.ఎస్.పి అభిషేక్ సూచనల మేరకు చల్లపల్లి సీఐ ఈశ్వరావు సారద్యం లో మోపిదేవి ఎస్సై గౌతమ్ కుమార్ మోపిదేవి మండలం కొక్కిలిగడ్డ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో చైతన్యం ప్రోగ్రాం ద్వారా పిల్లలకు సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలుగా మారరాదని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తు ని ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వ యంత్రాంగం మరియు హెల్ప్ లైన్స్ గురించి అవగాహన కల్పించినారు పోక్సో చట్టం మీద అవగాహన కల్పించినారు విద్యార్థినులు సమయస్ఫూర్తితో వ్యవహారించాలని చదువుల పట్ల శ్రద్ద వహించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.

# కార్పొరేషన్ మెయిన్ పార్కులో లంకిశెట్టి సిమెంట్ బెంచీలు వితరణ



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం మున్సిపల్ పార్క్ అభివృద్ధిలో నగర ప్రజలందరూ సహకరించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాదు పిలుపునిచ్చారు.
గురువారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో దివంగత విద్యుత్ శాఖ ఉద్యోగస్తులు లంకిశెట్టి పాండురంగారావు మరియు లంకిశెట్టి దుర్గా వెంకటసాయి ప్రసాద్ జ్ఞాపకార్థం సిమెంట్ బెంచ్ లను వారి కుమారుడు లంకిశెట్టి రామకృష్ణ మున్సిపల్ పార్కుకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, నగర జనసేన పార్టీ అధ్యక్షులు గడ్డం రాజు మాట్లాడుతూ దివంగత తల్లిదండ్రుల పేరుమీద పిల్లల చేసే సేవా కార్యక్రమం దైవ కార్యక్రమతో సమానమని అన్నారు. సిమెంట్ పెంచి లేపార్టు పార్కు వచ్చే వాకర్లకి వృద్ధులకు సందర్శలకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, లంకిశెట్టి రామకృష్ణ, మున్సిపల్ పార్క్ సూపర్వైజర్, కార్పొరేషన్ బాలికల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

# హౌసింగ్ లబ్ధిదారుల ఎంపికకు సమగ్ర డేటాబేస్‌తో పారదర్శకత

**ఆధార్ అనుసంధానంతో అర్హత నిర్ధారణ సులభతరం కలెక్టర్ డీకే బాలాజి**



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి:
రాష్ట్ర అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం మొదటిరోజు జరిగిన 8వ కలెక్టర్ల సదస్సులో గృహనిర్మాణ శాఖ సమీక్ష సందర్భంగా, హౌసింగ్ పథకాల అమలులో ఖచ్చితమైన డేటా అత్యంత కీలకమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి హౌసింగ్ లబ్ధిదారుల ఎంపిక, డేటాబేస్ సమగ్రత, ఆధార్ అనుసంధానం ద్వారా అర్హత నిర్ధారణపై తన అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్తగా లబ్ధిదారులను ఎంపిక చేసే సమయంలో ఇప్పటికే ఇల్లు లేదా ఇంటి స్థలం కలిగి ఉన్నవారిని గుర్తించేందుకు వివిధ ప్రభుత్వ శాఖల డేటాబేస్‌లను సమగ్రంగా అనుసంధానం చేయాల్సిన అవ సరం ఉందన్నారు. ముఖ్యంగా పంచాయతీల పరిధిలోని స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో కుటుంబాల వివరాలను హౌస్‌హోల్డ్ డేటాబేస్‌తో సమగ్రపరిస్తే లబ్ధిదారుల అర్హతను వేగంగా, పారదర్శకంగా పరిశీలించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఒక వ్యక్తి ఆధార్ నంబర్‌ను నమోదు చేసిన ప్పుడు రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడైనా అతని పేరుతో ఇప్పటికే ఇల్లు ఉందా, ఇంటి స్థలం ఉందా అనే వివరాలు అందుబాటులోకి వచ్చే విధంగా డేటాబేస్‌లను అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. తద్వారా అనర్హులకు గృహాలు మంజూరు కాకుండా అర్హులైన పేద కుటుంబాలకు మాత్రమే ప్రయోజనం అందించవచ్చన్నారు.రాష్ట్రవ్యాప్తంగా హౌసింగ్ డేటాబేస్‌ను ఆధార్‌తో పాటు ఇతర ప్రభుత్వ శాఖల డేటాతో అనుసంధానం చేయడం ద్వారా లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పెరగడంతో పాటు ప్రభుత్వ గృహ పథకాల ప్రయో జనాలు నిజమైన అర్హులకు చేరేలా చేయవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హౌసింగ్ పథకాల కింద ఇల్లు లేని కుటుంబాలకే ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం గృహ వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

# వన్ టైమ్ పరీక్షా కేంద్రం మార్పు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నంకృష్ణా విశ్వవిద్యాలయంసెప్టెంబర్ 15 వ తేదీ నుండి విజయవాడ లో జరగబోయే వన్ టైమ్ సెటిల్మెంట్ పరీక్షా కేంద్రం ను మార్పు చేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి వీరబ్రంహచారి తెలిపారు. తొలుత ప్రకటించిన కృష్ణవేణి డిగ్రీ కళాశాల నుండి డా. ఎన్ టి ఆర్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెంటర్ కు మార్పు చేస్తున్నట్లు ప్రకటించారు. బందరు రోడ్ లో ఆల్ ఇండియా రేడియో స్టేషన్ ఎదురు వీధి లో ఉన్న డా. ఎన్ టి ఆర్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెంటర్ లో ఈ పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులు గమనించాలని కోరుతున్నారు.

# తెలుగు భాషా సేవకు మరింత బాధ్యత

**రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత ఉమాసరస్వతికి మండలి బుద్ధప్రసాద్ అభినందనలు**



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
పురిటిగడ్డ హైస్కూల్ ప్లస్‌లో తెలుగు ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న డా. ఓలేటి ఉమాసరస్వతి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న సందర్భంగా తెలుగు భాషాభిమానులు, తెలుగు భాషాపోషకులు, కృష్ణా జిల్లా తెలు గు రచయితల సంఘం గౌరవాధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.2026 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఉమాసరస్వతి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందు కున్నారు.ఈ నేపథ్యంలో ఆమె మండలి బుద్ధప్రసాద్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఈ సంద ర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఉమాసరస్వతి తెలుగు భాషా ఉపాధ్యాయినిగా వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకత, భాషా నైపుణ్యాలను పెంపొందించేలా కృషి చేస్తు న్నారని ప్రశంసించారు.రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న అనంతరం ఆమెపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. విద్యార్థుల్లో తెలుగు భాషపై మక్కువను పెంచడంతో పాటు, మాతృభాష గొప్పతనాన్ని వారికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.తెలుగు భాషను భావితరాలకు మరింత బలంగా అందించేందుకు ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిం చాల్సి ఉందన్నారు. పాఠ్యాంశాలతో పాటు సాహిత్యం, పద్యాలు, కథలు, రచనా నైపుణ్యాలపై విద్యార్థులకు ఆసక్తి కలిగించే విధంగా బోధన సాగాలని సూచించారు.తెలుగు భాష పరిరక్షణకు పాఠశాల స్థాయి నుంచే పునాది వేయాలని, విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచాలని తెలిపారు. మాతృభాషపై ప్రేమ, గౌరవం పెంపొందితేనే తెలుగు భాషకు భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా మండలి బుద్ధప్రసాద్ ఉమాసరస్వతిని దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి పురస్కారం సాధించడం ద్వారా పురిటిగడ్డ విద్యాసంస్థకు, కృష్ణా జిల్లాకు ఆమె మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల అభ్యున్నతికి, తెలుగు భాషాభివృద్ధికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

# జనసేన అధిష్టానం ఆదేశాలతో మచిలీపట్టణంలో కీలక సమావేశం



మచిలీపట్నం<
ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్టణంలో జనసేన పార్టీ మచిలీపట్టణం పార్లమెంట్ నియోజకవర్గ స్థానిక సంస్థల సమన్వయ కమిటీ సమావేశం గురువారం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. డీసీఎం ఎస్ చైర్మన్, నియోజకవర్గ ఇంచార్జి బండి రామకృష్ణ కార్యా లయంలో ఈ భేటీ జరిగింది.సమావేశం ప్రధాన విశేషాలుఅవనిగడ్డ ఎమ్మెల్యే, కమిటీ కో-ఆర్డినేట ర్ డా. మండలి బుద్ధప్రసాద్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ముఖ్య అజెండా: జనసేన పార్టీ అధిష్టానం జారీ చేసిన స్పష్టమైన మార్గదర్శకాలకు అనుగుణంగా, రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల బలోపేతం మరియు అనుసరించాల్సిన వ్యూహాలపై సమగ్రంగా చర్చించారు.హాజరైన ముఖ్య నాయకులు & కమిటీ ప్రతినిధులు:కమిటీ కో-ఆర్డినేషన్ టీమ్:బండి రామకృష్ణ (డీసీఎంఎస్ చైర్మన్ & మచిలీపట్టణం జనసేన ఇంచార్జి)చిలకలపూడి పాపారావు (ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్)పినిశెట్టి నాగ ఛాయాదేవిసపోర్ట్ టీమ్ సభ్యులు:బచ్చు కృష్ణకుమారిరత్నం నాగేశ్వరరావువేమూరి త్రినాథ్మోకా రవిఏ. రాజ్యలక్ష్మిపుల్లేటి దుర్గారావుబొప్పన శివప్రసాద్పార్టీ క్షేత్రస్థాయి బలోపేతమే లక్ష్యంగా నాయకులు అంతా ఏకతాటిపైకి వచ్చి, రాబోయే స్థానిక పోరుకు అనుసరించాల్సిన కార్యాచరణపై సుదీర్ఘంగా ఆలోచనలు పంచుకున్నారు.

# మంగినపూడి తీరంలో ఘనంగా చవితి ఏర్పాట్లు

**పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మి**

**భక్తుల సౌకర్యార్థం రంగంలోకి జిల్లా పంచాయతీ యంత్రాంగం డీపీఓ ధనలక్ష్మి ఆధ్వర్యంలో వేగవంతంగా శానిటేషన్ పనులు**



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి
మంగినపూడి బీచ్కృష్ణా జిల్లాలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మంగినపూడి బీచ్ సాగర తీరంలో ఏర్పాటు చేస్తున్న 63 అడుగుల అత్యంత ఎత్తైన మహాగణపతి మట్టి విగ్రహ ప్రాంగణం, పరిసర ప్రాంతాలు నయన మనోహరంగా రూపుదిద్దుకుంటున్నాయి. 14 రోజుల పాటు అత్యంత వైభవంగా జరగనున్న ఈ వినాయక చవితి ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు, పర్యాటకులు తరలి వచ్చే అవకాశం ఉండటంతో కృష్ణా జిల్లా పంచాయతీ శాఖ అధికారిణి (DPO) ధనలక్ష్మి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.ఉత్సవాల సందర్భంగా బీచ్‌కు వచ్చే భక్తులకు, వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు మంగినపూడి బీచ్ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, ముళ్లకంపలను, పిచ్చి చెట్లను తొలగించే బృహత్తర శానిటేషన్ కార్య క్రమాన్ని చేపట్టారు. డీపీఓ ధనలక్ష్మి స్వయంగా క్షేత్రస్థాయిలో ఉండి, పారిశుద్ధ్య పనులను దగ్గ రుండి పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగిన సూచనలు చేస్తున్నారు.పరిశుభ్రతే ధ్యేయం – ప్రయాణికులకు సుఖమయ ప్రయాణం:ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మహాగణపతి దర్శనార్థం వచ్చే భక్తులకు, సందర్శకులకు మెయిన్ రోడ్డు వెంబడి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శానిటేషన్ వర్క్స్ చేస్తున్నట్టు తెలిపారు. రాబోయే 14 రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా నిరంతరం పారిశుద్ధ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## చిన్న తిరుపతిలో రెడ్డి అప్పలనాయుడు దంపతుల ప్రత్యేక పూజలు



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

తన పుట్టినరోజు సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్-2 చైర్మన్,ఏలూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు తన సతీమణి అనురాధతో కలిసి ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ వేద పండితులు వారికి ఘన స్వాగతం పలికి వేద ఆశీర్వచనం అందజేశారు.ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సస్యశ్యామలంగా పాలించాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమం




**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక,కార్పొరేట్ అనుకూల విధానాలపై రైతాంగం ఐక్యంగా ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు.కైకరంలోని గుత్తికొండ వారి సత్రం హాలులో జిల్లా అధ్యక్షుడు కట్టా భాస్కరరావు అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత సమావేశంలో రైతు సమస్యలపై పలు తీర్మానాలు ఆమోదించారు.ఎల్‌నినో ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,అన్ని పంటలకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.బలవంతపు భూసేకరణను నిలిపివేయాలని,పాడి రైతులకు గిట్టుబాటు ధర, సబ్సిడీపై పశుదాణా అందించాలని కోరారు. కోకో, కొబ్బరి, ఆయిల్‌పామ్,పొగాకు, విత్తన రైతుల సమస్యలను పరిష్కరించాలని, రైతు సమస్యలపై దశలవారీ ఉద్యమం చేపట్టాలని సమావేశం నిర్ణయించింది.

## జూదాలుపై పోలీసుల కఠిన చర్యలు

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



పేకాట కోడి పందాలు వంటి జూదాలు పై ఆగిరిపల్లి పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో గురువారం ఎస్సై నాగరాజుకు అందిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి కనసానపల్లి గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని రూ.14,700 నగదు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నా రు. మండలంలో పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై నాగరాజు హెచ్చరించారు.

## ఏలూరులో ఘనంగా రెడ్డి అప్పలనాయుడు జన్మదిన వేడుకలు

**ఏలూరు**



ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్,బోర్డు డైరెక్టర్,ఏలూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రెడ్డి అప్పలనాయుడు 56వ జన్మదిన వేడుకలను ఏలూరు జనసేన పార్టీ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు.నగర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకు లు,కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు,మెగా అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం 13వ డివిజన్ ప్రేమాలయం వృద్ధాశ్రమం, 18వ డివిజన్ వంగాయగూడెంలోని మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వ హించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు నగిరెడ్డి కాశీనరేష్,రెడ్డి గౌరీ శంకర్,నిమ్మల జ్యోతి కుమార్,కస్తూరి సాయి తేజస్విని మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచే స్తున్న రెడ్డి అప్పలనాయుడు నిజాయితీ గల ప్రజానాయకుడని కొనియాడారు.ఆయనకు ఏలూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కూటమి పార్టీల నాయకులు,జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్దఎత్తున

### యూత్ హాస్టల్స్అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షులు

## డాక్టర్ కెఎస్‌పిఎన్ వర్మకు సంస్కార భారతి ప్రతినిధులచే ఘన సత్కారం



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

దేశం నలుమూలల విభిన్న సాంస్కృతిక జీవనంలో వున్న జాతుల లో స్నేహ భావం, సేవా దృక్పతం, జాతీయ సమైక్యత పెంపొందించడం కొరకు యువత దేశం నలుమూలల విహరించడం ప్రధాన ద్యేయం గా వున్న యూత్హాస్టల్స్అసోసియేషన్ ఆప్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎంపికయిన డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మకు హృదయ పూర్వక అభినందనలుఅని సంస్కార భారతి జిల్లా శాఖ అధ్యక్షులు సి వి వి సత్యనారాయణ మూర్తి అన్నారు.పాలకొల్లు క్షత్రియ సంక్షేమ పరిషత్ కల్యాణ మండపంలో ఈరోజు జరిగినసంస్కార భారతి పగోజిల్లా శాఖ కార్య వర్గ సమావేశం లోసంస్కార భారతి జిల్లా శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ వర్మ యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు అయిన సందర్భంగా డా. కె. ఎస్. పి. ఎన్.వర్మ ని జిల్లా శాఖ వారు ఘనంగా సన్మానించారు.డాక్టర్వర్మ మాట్లాడుతూ.విభిన్న సంస్కృతులు తోవున్న భారత్ లోయువతను విహార పర్యటనల ద్వారా మనదేశ సంస్కృతి ని చూపించి, దాని గొప్పతనాన్ని తెలియచేసి,వారిలో సమైక్యతా భావాన్ని పెంపొందించి, మంచి పౌరులుగా తీర్చిదిద్ది ఏకత్వంతో అఖండ్ భారత్ కొరకు కృషిచేస్తానని, తననుసన్మానించిందుకు ధన్యవాదములు తెలియజేశారు.

కార్యదర్శిలు చక్రావధానుల రెడ్డప్పదవేజీ, బాబుశ్రీ, ప్రధాన కార్యదర్శి రాంజీ, కోశాధికారి యర్రంశెట్టి వెంకట రత్నం, పోకల వెంకన్న, కలిదిండి వెంకట పతివర్మ, చెల్లుబోయిన రాము, గంటా వెంకటేశ్వర రావు, తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొని అభినందించారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలు, భద్రతపై అవగాహన



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్,ఐపీఎస్ ఆదేశాల మేరకు,డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో ఏలూరు 3 టౌన్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర రావు,జిల్లా శక్తి టీమ్ ఆధ్వర్యంలో శనివారపేట ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 8,9,10 తరగతుల విద్యార్థులకు డయల్ 112, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930,బాలల రక్షణకు సంబంధించిన 1098 నంబర్లపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని, అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించవద్దని,వ్యక్తిగత ఫొటోలు,వీడియోలు, కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో బహిరంగంగా పంచుకోవద్దని సూచించారు. మహిళలు,విద్యార్థినుల భద్రత కోసం శక్తి యాప్ ఉపయోగం గురించి వివరించి,ఆపద సమయంలో SOS బటన్ ద్వారా పోలీసుల సహాయం పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు భద్రతా నియమాలు, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని పోలీసులు సూచించారు.

## రావులపాలెంలో పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ పాటదారుల నిరసన




**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**

రావులపాలెం గ్రామంలో మహాత్మా గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ షాపుల అద్దె పెంపు, వేలం విధానాన్ని సవరించడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం షాపుల పాటదారులు నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక పంచాయతీ కాంప్లెక్స్ వద్ద నుంచి తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ ముక్తేశ్వరరావు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యంలకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రావులపాలెం గ్రామ పరిధిలోని మహాత్మా గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ లో దశాబ్దాలుగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. ప్రస్తుతం అమలవుతున్న కొన్ని నిబంధనల వల్ల తమ ఉపాధి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం ప్రతీ 3 సంవత్సరాలకు ఒకసారి 10 శాతం అద్దె పెంచడం, ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి షాపులను మళ్లీ వేలం వేయడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. ఆరు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ వేలం పాటల కారణంగా బయటి వ్యక్తుల జోక్యం పెరిగి, పాట మొత్తం పెంచేయడం వల్ల ఈ షాపులను నమ్ముకుని వ్యాపారం చేసుకుంటన్న వ్యాపారులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి వస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు.

దీనిని దృష్టిలో పెట్టుకొని 3 సంవత్సరాలకు బదులుగా 6 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే 10 శాతం అద్దె పెంచేలా నిబంధన మార్చాలని, అలాగే ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి వేలం వేసే విధానాన్ని రద్దు చేసి ఎన్నో ఏళ్లుగా ఇక్కడే వ్యాపారం చేసుకుంటున్న వారికి లీజును రెన్యువల్ చేసేలా ప్రభుత్వం, పంచాయతీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

## వివిధ సమస్యలపై అన్నవరం గ్రామస్తులు పీవో కు వినతి



**ప్రజాభూమి ప్రతినిధి-విఆర్.పురం.**

అన్నవరం గ్రామ ప్రజల వివిధ సమస్యల పై గురువారం ఐటీడీఏ పీవో శుభమ్ నొక్వల్ ను కొందరు గ్రామస్తులు కలిసి వారి సమస్యలను వివరించారు. 1వ సమస్య పోలవరం సమస్య మీద వివరణ అడగగా వచ్చే జులై నెల తరువాత మన అన్నవరం గ్రామనికి సంబందించి భూమి, పునరావాసం స్టార్ట్ అవుతుందని అన్నారని తెలిపారు. అలాగే 2వ సమస్య మాకు అన్నవరం గ్రామానికి వ్యవసాయానికి విత్తనలు, ఎరువులు ఇవ్వడం లేదు అంటే సంబంధిత డిపార్మెంట్ వారిని అన్ని అందించండి అని ఆదేశింవారని పేర్కొన్నారు. 2 వ సమస్య మీద మీకు న్యాయం జరగకపోతే మళ్ళీ నాకు తెలియపరచండి అని పీవో చెప్పారని అన్నారు. ఈకార్యక్రమంలో అన్నవరం గ్రామం నుంచి బురక దుర్గ రావు, బురక అర్జున్, సోడే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యలు నివారణ మనందరి బాధ్యత

### వైద్యాధికారి డాక్టర్ దినేష్



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దినేష్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా పిహెచ్ సి వద్ద ర్యాలీ నిర్వహించి. జూనియర్ కాలేజీ వద్ద విద్యార్థులకు ఆత్మహత్యలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ మాట్లాడుతూ ఆత్మహత్యలు కు దారి తీసిన పరిస్థితులను గుర్తించి ఆ వ్యక్తులతో మాట్లాడటం. వాళ్ల శ్రద్ధగా వినేటట్లు చేయడం. వారికి సహాయం అందించడం. తోడుగా ఉండడం తదితర అంశాలతో వారికి మానసికంగా ధైర్యం చెప్పి ఆత్మహత్యలు చేసుకోకుండా నివారించడానికి అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే సమాజంలో జరుగుతున్న ఈ ఆత్మహత్యలకు నివారించడానికి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సిబ్బందికి తెలిపారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జూనియర్ కాలేజ్ నందు విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు ఆత్మహత్యల నివారణ కొరకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పి హెచ్ ఎన్ పి ఎలిజిబెత్ సూపర్వైజర్లు ఎస్కే అమలే శ్వర రావు గంగాభవాని. కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్ రాజు వై వి దుర్గారావు సూర్య కుమారి అద్దాలు చంద్రకళ సంక్షేమ శ్రీనివాసరావు ప్రదీప్ ఏఎన్ఎంలు ఎం ఎల్ హెచ్ పి లు ఆశాకార్యకర్తలు ట్రైనీ జీఎంలు హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి నిమజ్జనపై అవగాహన




**ప్రజాభూమి ప్రతినిధి-చాట్రాయి**

ఏలూరు జిల్లాఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్, నూజివీడు డీఎస్పీ కే.వి.వి.ఎన్.వి. ప్రసాద్ యొక్క ఆదేశాలపై నూజివీడు రూరల్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో, చాట్రాయి ఎస్సై డి రామకృష్ణ పోలీస్ సిబ్బంది తోచాట్రాయి మండలం లో నిర్వహించిన సమా వేశం లో చాట్రాయి మండలం లో వినాయక నిమజ్జన ఉత్సవ కమిటీ సభ్యులకు, ఐజీ ఆపరేటర్లతో గురువారం అవగాహన సదస్సు ను నిర్వహించినారు.చాట్రాయి పోలీస్ స్టేషన్ పరిధి ఎస్సై డి రామకృష్ణ, పోలీస్ సిబ్బంది, వినాయక ఉత్సవ కమిటీ కార్యవర్గ సభ్యులు స్థానిక ఐజీ సౌండ్ సిస్టమ్ ఆపరేటర్లు యజమానుల తో ఎస్ఐ డి రామకృష్ణ మాట్లాడుతూ రానున్న వినాయక చవితి పర్వదినం , వినాయక నిమజ్జన కార్యక్రమాలను చాట్రాయి మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో, శాంతిభద్రతల నడుమ విజయవంతంగా నిర్వహించడం కొరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులకు , ఐజీ ఆపరేటర్లకు సూచనలు హెచ్చరికలు జారీ చేశారు.నిమజ్జన ఊరేగింపులు , పందిళ్ల వద్ద డీజే (ఐజీ) సౌండ్ సిస్టమ్స్‌ను ప్రభుత్వం , సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా అత్యధిక శబ్దాలతో వినియోగించకూడదని స్పష్టం చేశారు.ప్రజలకు, వృద్ధులకు, విద్యార్థులకు మరియు రోగులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది కలగకుండా అనుమతించబడిన పరిమితి మేరకే తక్కువ శబ్దంతో సౌండ్ సిస్టమ్స్ వాడాలని డీజే ఆపరేటర్లను హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరంగా సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.వినాయక మండపాలు , చలువ పందిళ్లు ఏర్పాటు చేసే వ్యక్తులు విధిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందస్తు అనుమతులు పొందాలని అన్నారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ డిజిపి అన్ని విభాగాల (రెవెన్యూ, ఫైర్, పోలీస్ మొదలైనవి) అనుమతులు ఒకే వేదిక ద్వారా సులభంగా పొందేలా ఆన్‌లైన్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చారని, ఉత్సవ కమిటీ సభ్యులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు.పందిళ్ల వద్ద రాత్రి సమయాలలో వాలంటీర్లు లేదా కమిటీ సభ్యులు తప్పనిసరిగా కాపలా ఉండాలని, అసాంఘిక శక్తులకు ఎలాంటి అవకాశం ఇవ్వకూడదని సూచించారు.

నిమజ్జన సమయంలో ఊరేగింపు మార్గాల్లో పోలీసుల సూచనలను తూచా తప్పకుండా పాటించి, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ప్రజలందరూ పండుగను ఆనందోత్సాహాలతో, ప్రశాంతంగా నిబంధనలకు లోబడి జరుపుకోవాలని చాట్రాయి ఎస్సై డి. రామకృష్ణ అవగాహన కల్పించారు. ఈ ఈ అవగాహన సదస్సులు వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు, డిజె సౌండ్ సిస్టం యజమానులు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రామాల్లో దోమతేరల పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

నేటి నుండి మండలంలోని ఈ క్రింది తెలిపిన గ్రామాల్లో దోమతెరలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, పోలవరం జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు ఆఫీసర్ చింతూరు వారి ఆదేశాల ప్రకారం, జిల్లా మలేరియా అధికారి, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో జరుగుతుందని, స్తానిక ఎంపీడీఓ, మెడికల్ ఆఫీసర్స్, సబ్ యూనిట్ ఆఫీసర్ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. మండలంలోని కమిటీ సభ్యుల సమక్షంలో దోమతెరల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ముఖ్యంగా మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో మొదటి విడత దోమతెరలు పంపిణీ కార్యక్రమం పూర్తయింది, ఇప్పుడు రెండో విడత లో భాగంగా ఈ కింది గ్రామాల్లో రేపటినుండి దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగీ నివారణ చర్యలలో భాగంగా క్రిమిసంహిత దోమతెరల పంపిణీ కార్యక్రమం స్థానిక పెద్దలు సర్పంచ్, ఎంపీపీ జడ్పిటిసి ఎంపీటీసీ వారి సహకారంతో జరుగుతుందని అన్నారు. దోమ తెరలు పంపిణీ కార్యక్రమం మండల కమిటీ (ఎంపీడీఓ - చైర్మన్, ఎంపీపీ, జడ్పీటీసీ, హానరబుల్ మెంబర్స్, మెడికల్ ఆఫీసర్, నోడ ల్ ఆఫీసర్, ఎస్ యు ఓ మలేరియా ఆర్గనైజర్, ఈ ఓ పి ఆర్ డి, సీడీపీఓ, ఎమ్మెమ్మెస్ మెంబర్స్) ఆ ద్వ ర్య ం లో జరుగుతుందన్నారు. 11.9.2026 న కన్నయ్య గూడెం, 15.9. 26.న చొప్పల్లి , కొక్కెరగూడెం, కుందులూరు 16.9.26 న తెల్లవారి గూడెం, కారంగూడెం, పెద్ద మట్ట పల్లి, రామవరం గోమ్ము , 17.9.26 న ములకనపల్లి, రేఖపల్లి గొల్లగూ డెం, సోము లగూడెం 18.09.26 న జల్లివారి గూడెం, రేఖపల్లి ఎస్టి కాలనీ, రామవరం పాడు నూతి గూడెం, 19.09.26. చింతరేగు పల్లి, ఉమ్మడి వరం21.09.26 చిన్న మట్టపల్లి , మొదలగు గ్రామాల్లో దోమతెరలు పంపిణీ కార్యక్రమం జరుగును కావున గ్రామ పెద్దలు మండల స్థాయి కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.



# ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి–గూడూరు



జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు యం.బి.భారతి ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవ కార్యక్రమమును గూడూరు మండల కెరీర్ మరియు మానసిక ఆరోగ్య హెల్త్ కౌన్సిలర్ క్రాంతి కుమార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భారతి పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ మన జీవితంలో పరీక్షలు, మార్కులు, ర్యాంకులు ఎంత ముఖ్యమో... మన మానసిక ఆరోగ్యం, సంతోషం అంతకంటే చాలా ముఖ్యం. చదువులో ఒత్తిడి, పరీక్షల భయం, అనుకున్న ఫలితాలు రాకపోవడం లేదా స్నేహితులు, ఇంట్లో సమస్యలు రావడం సహజం. కానీ, ఏ సమస్య కూడా మన ప్రాణం కంటే పెద్దది కాదు. ఒక పరీక్షలో తక్కువ మార్కులు వస్తే అది మీ సామర్థ్యాన్ని తక్కువ చేసి చూపలేదు. ఓటమి అనేది గెలుపుకు ఒక మార్గం మాత్రమే గానీ, జీవితానికి ముగింపు కాదు.మనకు ఏ కష్టం వచ్చినా, భయం వేసినా మన తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో లేదా నమ్మకమైన స్నేహితులతో మనసు విప్పి మాట్లాడాలి. అలాగే మన చుట్టూ ఉన్న స్నేహితులు ఎవరైనా బాధలో ఉన్నా, ఒంటరిగా ఉంటున్నా వారిని పలకరించి ధైర్యం చెప్పాలి అని అన్నారు. గుర్తుంచుకోండి... సహాయం అడగడం బలహీనత కాదు, ధైర్యం. సమస్యలు తాత్కాలికం, కానీ మన జీవితం చాలా విలువైనది. ధైర్యంగా ముందుకు సాగుదాం, సంతోషంగా జీవిద్దాం అని అన్నారు. మండల కెరీర్ మరియు మానసిక ఆరోగ్య కౌన్సిలర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ మనకు ఏ కష్టం వచ్చినా, భయం వేసినా మన తల్లితండ్రులతో, ఉపాధ్యాయులతో లేదా మనకు నమ్మకమైన స్నేహితులతో మనసు విప్పి మాట్లాడాలి అని చెప్పారు. ఎవరైనా మన దగ్గరకు బాధతో వచ్చినప్పుడు వారు చెప్పేది శ్రద్ధగా వినాలి అన్నారు.

సోషల్ మీడియాకి దూరంగా ఉండాలి. అందులో వచ్చే అన్నింటిని నమ్మకూడదు ధైర్యంగా ఉండాలి అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతిర్మయి, అస్లాం , ఉదయభాస్కర్ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొనటం జరిగింది.

## పద్మశ్రీ డా. యలవర్తి నాయుడమ్మ స్మారక పురస్కారం అందుకున్న డా. గల్లా రామచంద్ర నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.




అమర రాజా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వ్యవస్థాపక చైర్మన్ డా. గల్లా రామచంద్ర నాయుడు ప్రతిష్ఠాత్మక "పద్మశ్రీ డా. యలవర్తి నాయుడమ్మ స్మారక పురస్కారం--2026" అందుకున్నారు. గురువారం తెనాలిలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీతఎం. వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని డా. గల్లా రామచంద్ర నాయుడుకు ఈ పురస్కారాన్ని అందజేశారు.ప్రఖ్యాత శాస్త్రవేత్త, పద్మశ్రీ డా. యలవర్తి నాయుడమ్మ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖ వ్యక్తికి ఈ స్మారక పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నారు.పారిశ్రామిక రంగంలో అమర రాజా గ్రూప్‌ను అభివృద్ధి చేయడంతో పాటు విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, సామాజిక సేవలు తదితర రంగాల్లో డా. గల్లా రామచంద్ర నాయుడు అందిస్తున్న విశేష సేవలను గుర్తిస్తూ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఆయనను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎం. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, డా. యలవర్తి నాయుడమ్మ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజ అభివృద్ధికి వివిధ రంగాల్లో విశేష కృషి చేస్తున్న ప్రముఖులను గుర్తించి సత్కరించడం ద్వారా మరింత మంది సేవా స్ఫూర్తితో ముందుకు సాగేందుకు ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు.డా. గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ, డా. యలవర్తి నాయుడమ్మ పేరుతో అందజేస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని స్వీకరించడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. సమాజ అభివృద్ధికి తన వంతు కృషిని కొనసాగిస్తానని తెలిపారు.యలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ చైర్మన్ యడ్లపాటి రఘునాథ బాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన ఆహ్వానితులు పాల్గొన్నారు.డా. గల్లా రామచంద్ర నాయుడుకు ప్రతిష్ఠాత్మక డా. యలవర్తి నాయుడమ్మ స్మారక పురస్కారం లభించడం పట్ల అమర రాజా కుటుంబ సభ్యులు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు వేతన బకాయిలు చెల్లించండి

... సిఐటియు నాయకుడు మధుసూదన్ రావు..!


ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



నియోజకవర్గం పరిధిలోని పాకాల మండలం ఎంయుఓ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి సి.ఐ.టి.యు జిల్లా నాయకుడు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం శాంతి యుతంగా చేశారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మధుసూదన్ రావు మాట్లాడుతూ స్కీంవర్కర్స్ కు పనిగంటలు తగ్గించి,పెరుగుతున్న నిత్యవసర వస్తువులకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం పది వేల రూపాయలు చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు,కార్మికులకు,ఉద్యోగులకు అనుకూలంగా వ్యవహరించాలని కోరారు.సమస్యను పరిష్కరించకపోతే ప్రభుత్వ కార్యాలయాలు,కలెక్టరేట్ ముట్టడించి ఆందోళన చేపడుతామని డిమాండ్ చేశాడు.మధ్యాహ్న భోజన కార్మికులు నాగవేణి,నాగభూషణ,విజయశాంతి,రసీదా మాట్లాడుతూ మాకు ఏడు నెలలుగా జీతాలు రావడంలేదని,నిత్యవసర ధరలు పెరుగుతున్న దృష్ట్యా మా కుటుంబాలను ఎలా పోషించుకోవాలని,ఎలా జీవించాలని ఆవేదన వ్యక్తం చేశారు.మాకు ఏడు నెలల బకాయిలు చెల్లించి,ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు మునిలక్ష్మి, ఈశ్వరి,షబానా,విజయనిర్మల, ఇంతియాజ్,రఫియా భాను,జరీనా,మరేంబి,పాల్గొన్నారు.

## భూ ఆక్రమణలను అరికట్టాలి: మాజీ ఎంపి చింతా మోహన్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రాష్ట్రంలో భూ ఆక్రమణలను అరికట్టి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింతా మోహన్ డిమాండ్ చేశారు. రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రేణిగుంట పరిసర ప్రాంతాల్లో సుమారు 300 ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయని, వాటి విలువ వందల కోట్ల రూపాయలు ఉంటుందని చింతా మోహన్ పేర్కొన్నారు. రేణిగుంట మండలం పరిధిలోని కురకాల్వ,సాక్షి కార్యాలయం ఎదురుగా,అన్నస్వామిపల్లి, ఎర్రమరెడ్డిపాలెం పంచాయతీ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.ప్రభుత్వ, అసైన్డ్, పేదల భూముల విషయంలో వస్తున్న ఆరోపణలపై రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని అన్నారు. అక్రమ ఆక్రమణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులు సత్వరం పరిష్కరించాలని చింతా మోహన్ కోరారు.

## 18 సంవత్సరముల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి

–ఆర్డీవో అరుణకుమారి పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి–గూడూరు

18 సంవత్సరములు వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని ఓటు లేని వారు పేరు నమోదు చేసుకోవాలని గూడూరు ఆర్డీవో అరుణకుమారి వెల్లడించారు.గూడూరు పట్టణంలోని దువ్వూరు రవణమ్మ మహిళా కళాశాలలో ఆర్డీవో అరుణకుమారి సర్ మరియు నూతన ఓటర్ల నమోదుపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు ఆర్డిఓ అరుణకుమారి మాట్లాడుతూ గత రెండు నెలలుగా సర్ కార్యక్రమం జరిగిందని ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ పూర్తయిందని అన్నారు నూతన 18 సంవత్సరముల నిండిన వారందరికీ ప్రభుత్వం ఓటు కల్పిస్తుందని ఓటు యొక్క విలువను తెలియజేస్తూ కళాశాలలో అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, తాసిల్దార్ ప్రసాద్, ప్రిన్సిపాల్ హనుమంతరావు ,తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి :



చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు నియోజకవర్గ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పిలుపు ఇచ్చారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు చంద్రగిరి బైపాస్ రోడ్డు వద్దనున్న వైఎస్ఎంఆర్ కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి హాజరవుతున్నట్టు పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, జిల్లా, రాష్ట్ర పార్టీ నేతలు తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ పదవులు పొందిన వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయడంతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పార్టీ తరపున దిశానిర్దేశం చేయనున్నట్లు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు.చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ విస్తృత స్థాయి సమావేశంకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. చంద్రగిరి మండలంకు చెందిన పార్టీ నేతలతో సమావేశం నిర్వహించే కల్యాణ మండపంను పరిశీలించి అక్కడ చేపట్టవలసిన పనులపై సమీక్ష చేశారు. అనంతరం పలువురు పార్టీ నేతలకు పనులు అప్పగించి పూర్తి చేసేలా సూచించారు. అలాగే నియోజకవర్గం వ్యాప్తంగా తరలివచ్చే పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. విస్తృత స్థాయి సమావేశంకు హాజరయ్యే ప్రతి ఒక్కరికీ రుచికరమైన భోజనం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఏర్పాట్లపై జరిగిన సమీక్షలో చంద్రగిరి మండల ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జిల్లా వైఎస్ఆర్ టీయూసీ నాయకులు కోటీశ్వర్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ నాయకులు యారాశి చంద్రశేఖర్ రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, నరసింహారెడ్డి, అమరనాథరెడ్డి, సిద్ధిక్‌భాషా, బుల్లెట్ చంద్రమౌళిరెడ్డిలు వున్నారు

## మంగళగిరిలో నారా లోకేష్‌తో వాకాడు టీడీపీ ముస్లిం నాయకుడి భేటీ

సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి అనుచరుడు మీరా మొహిద్దిన్‌కు ఆత్మీయ స్వాగతం

దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా పలకరించిన మంత్రి నారా లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



వాకాడు మండలానికి చెందిన టీడీపీ ముస్లిం నాయకుడు మీరా మొహిద్దిన్ మంగళగిరిలో రాష్ట్ర మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వాకాడు మండల టీడీపీ సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి అనుచరుడిగా కొనసాగుతున్న మీరా మొహిద్దిన్, మంగళగిరిలో నారా లోకేష్‌తో ఆత్మీయంగా భేటీ కావడం స్థానిక టీడీపీ శ్రేణుల్లో ఆసక్తిని రేకెత్తించింది.ఈ సందర్భంగా నారా లోకేష్ మీరా మొహిద్దిన్‌ను ఆప్యాయంగా పలకరించి, దగ్గరకు తీసుకుని మాట్లాడినట్లు సమాచారం. ఆత్మీయ పలకరింపుతో ఆనందం మంత్రి నారా లోకేష్ తనను దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా పలకరించడంతో మీరా మొహిద్దిన్ ఆనందం వ్యక్తం చేసినట్లు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. పార్టీ అధిష్ఠానంతో నాయకులకు ఉన్న అనుబంధానికి ఈ భేటీ నిదర్శనంగా నిలిచిందని టీడీపీ శ్రేణులు పేర్కొంటున్నాయి.సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి అనుచరుడిగా ఉన్న మీరా మొహిద్దిన్‌కు నారా లోకేష్‌తో జరిగిన ఈ ఆత్మీయ భేటీ వాకాడు మండల టీడీపీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలను మరింత ఉత్సాహంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఈ సమావేశం ఉత్సాహాన్నిస్తుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు.

## శస్త్రచికిత్సతో తల్లి గొర్రె, పిల్లలను కాపాడిన డాక్టర్ అశ్విని

ప్రజా భూమి ప్రతినిధి :– బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండల పరిధిలోని కాటూరు పంచాయతీ చల్లమాంబాపురం



గ్రామంలో వెటర్నరీ వైద్యురాలు డాక్టర్ బి.ఎస్.ఎన్. అశ్విని సమయస్ఫూర్తితో వ్యవహరించి ఓ గొర్రెతో పాటు దాని పిల్లల ప్రాణాలను కాపాడారు. చల్లమాంబ పురం గ్రామానికి చెందిన మహిళా రైతు సుశీలమ్మకు చెందిన గొర్రె ఈనలేక తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రాణాపాయ స్థితికి చేరుకుంది. తన జీవనాధారమైన గొర్రె పరిస్థితి విషమించడంతో రైతు సుశీలమ్మ వెంటనే పశువైద్య అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎన్. అశ్విని తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని గొర్రె పరిస్థితిని పరిశీలించారు. పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉండటంతో ఆలస్యం చేయకుండా సిజేరియన్ శస్త్రచికిత్స నిర్వహించారు.డాక్టర్ అశ్విని నైపుణ్యంతో నిర్వహించిన ఈ శస్త్రచికిత్స విజయవంతమై, తల్లి గొర్రెతో పాటు దాని కడుపులో ఉన్న పిల్లలను సురక్షితంగా బయటకు తీశారు. ప్రస్తుతం తల్లి గొర్రె, పిల్లలు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.తమ కళ్లముందే మృత్యువు అంచుల వరకు వెళ్లిన గొర్రె, దాని పిల్లలను కాపాడిన డాక్టర్ అశ్వినికి రైతు సుశీలమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చల్లమాంబాపురం, కాటూరు గ్రామాల రైతులు, గ్రామస్తులు డాక్టర్ అశ్విని సేవలను ప్రశంసించారు.ఈ శస్త్రచికిత్సలో పశువైద్య సిబ్బందితో పాటు స్థానిక పెద్ద ఓ.ఎస్.టి. మురళి తదితరులు సహకరించారుసకాలంలో స్పందించి మూగజీవాల ప్రాణాలను కాపాడిన డాక్టర్ అశ్వినిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆత్మవిశ్వాసమే జీవితం....ఆత్మహత్య పరిష్కారం కాదు.

–పోషకాహారమే ఆరోగ్యానికి బలం.



ప్రజాభూమి ప్రతినిధి–రేణిగుంట.

రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు గాజులమండ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ పోషణ మాసం -- 2026, ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్యం, పోషకాహారం, మానసిక ఆరోగ్యం మరియు ఆత్మహత్యల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని హెల్త్ సూపర్వైజర్ కామరాజు తమ ఆరోగ్య సిబ్బందితో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా కామరాజు మాట్లాడుతూ.. విద్యార్థుల శారీరక,మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని, ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు,పాలు, గుడ్లు,పండ్లు వంటి సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు.పరిశుభ్రమైన తాగునీరు,వ్యక్తిగత పరిశుభ్రత,చేతులు శుభ్రంగా కడుక్కోవడం, బహిరంగ మలమూత్ర విసర్జన మాని మరుగుదొడ్డి వాడటం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని తెలిపారు.అదేవిధంగా చదువు,పరీక్షలు,కుటుంబ పరిస్థితులు తదితర కారణాలతో ఒత్తిడికి గురైనప్పుడు సమస్యలను మనసులో దాచుకోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన వ్యక్తులతో మాట్లాడాలని సూచించారు. ఆత్మహత్య ఏ సమస్యకూ పరిష్కారం కాదని,ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని విద్యార్థులకు వివరించారు. నిరాశ,ఆందోళన లేదా ఒంటరితనం వంటి సమస్యలు ఎదురైనప్పుడు అవసరమైన సహాయాన్ని కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు,వైద్యులు లేదా మానసిక ఆరోగ్య నిపుణుల నుంచి పొందాలని సూచించారు. ఆత్మహత్యల నివారణకు "మాట్లాడుదాం.. విందాం.. తోడుగా నిలుద్దాం.. జీవితాన్ని కాపాడుకుందాం" అనే సందేశంతో విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యంపై మనోధైర్యం నిండేలా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఉపాధ్యాయులు,ఆరోగ్య సిబ్బంది సుభాషిణి, తేజ, చాముండేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం




ఎంపీడీవో వెంకటరత్నమ్మ


ప్రజా భూమి ప్రతినిధి :– బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని కాటూరు పంచాయతీలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటరత్నమ్మ తెలిపారు. పంచాయతీ పరిధిలో నిలిచిపోయిన తాగునీటి సరఫరాను పునరుద్ధరించేందుకు వాటర్ బోర్డుకు సంబంధించిన మోటార్, పైప్‌లైన్ మరమ్మతు పనులను గురువారం అధికారులు యుద్ధప్రాతిపదికన చేపట్టారు.తాగునీటి సమస్యపై సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన ఎంపీడీవో వెంకటరత్నమ్మ, సంబంధిత సిబ్బందికి తక్షణ ఆదేశాలు జారీ చేసి మరమ్మతు పనులను వేగవంతం చేయించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు త్వరితగతిన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ప్రత్యేకాధికారి పాలనలో గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎంపీడీవో తెలిపారు. ముఖ్యంగా తాగునీటి వంటి ప్రాథమిక అవసరాల విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చకముందే అధికారులు స్పందించి వాటర్ బోర్డు మరమ్మతు పనులను పూర్తి చేయించడం పట్ల కాటూరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపిన ఎంపీడీవో వెంకటరత్నమ్మతో పాటు పంచాయతీ సిబ్బందికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు ఇదే విధంగా ప్రజా సమస్యలపై స్పందించాలని కోరారు.

## విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం..

లక్ష్మీపురం, కాటూరు పాఠశాలల్లో ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

ప్రజా భూమి ప్రతినిధి :– బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని లక్ష్మీపురం పాఠశాల అలాగే కాటూరు వై.సి. కాలనీ పాఠశాలను మండల విద్యాశాఖాధికారి ఎ. ముని సుబ్రహ్మణ్యం గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, విద్యార్థుల అభ్యాసన స్థాయిలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంఈఓ, భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రత అంశాలపై విద్యార్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, వంటశాలలు మరియు భోజనశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని వంట సిబ్బంది, ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం తరగతి గదులను సందర్శించిన ఆయన విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించి వారి పఠన, అభ్యాసన నైపుణ్యాలను పరీక్షించారు. నల్లబల్లపై ఉన్న అక్షరాలు, పదాలు, చార్టులను చదివించి పిల్లల విద్యా ప్రగతిని అంచనా వేశారు. ప్రతి విద్యార్థి చదువులో రాణించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి అదనపు బోధన అందించాలని సూచించారు.విద్యార్థుల మానసిక, శారీరక వికాసానికి అనుకూలమైన వాతావరణం కల్పించడం పాఠశాలల బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రత, హాజరు శాతం, బోధనా విధానాలపై కూడా సమీక్ష నిర్వహించారుప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎంఈఓ ముని సుబ్రహ్మణ్యం సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అతివేగం.. అదుపుతప్పిన కారు

## రొయ్యలగుంటలోకి దూసుకెళ్లిన వాహనం

-తృటిలో తప్పిన పెను ప్రమాదం.. నలుగురు సురక్షితం



ప్రజాభూమి ప్రతినిధి-వాకాడు

తూపిలిపాళెం బీచ్‌కు వెళ్తున్న ఓ కారు అతివేగంతో అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న రొయ్యల గుంటలోకి దూసుకెళ్లిన ఘటన వాకాడు మండలం లోని కొండూరు సమీపంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు ఎలాంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది.స్థానికుల వివరాల ప్రకారం.. నాయుడుపేట మండలం పూడేరు గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు కారులో తూపిలిపాలెం బీచ్‌కు బయలుదేరారు.కొండూరు సమీపంలోని రొయ్యలగుంట మలుపు వద్ద కారు అతివేగంగా వెళ్తుండగా డ్రైవర్ నియంత్రణ కోల్పోయినట్లు తెలుస్తోంది. దీంతో కారు అదుపు తప్పి రహదారి పక్కనే ఉన్న రొయ్యలగుంటలోకి దూసుకెళ్లింది.ప్రమాద సమయంలో కారులో ఉన్న నలుగురికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో వారు సురక్షితంగా బయటపడ్డారు.అయితే డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడిపినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.ప్రమాద విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కారులో ఉన్న వారిని బయటకు తీసేందుకు సహకరించారు.అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.మలుపుల వద్ద అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్లే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని,వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచించారు.

### ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ప్రకాశం పార్కును అభివృద్ధి చేయండి.

-కమిషనర్ ఎం.జయకృష్ణ.



ప్రజా భూమి ప్రతినిధి-తిరుపతి

వాకర్స్, సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేలా ప్రకాశం పార్కును అభివృద్ధి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ అధికారులను ఆదేశించారు. తిరుమల బైపాస్ రోడ్డులో ఉన్న ప్రకాశం పార్క్‌ను కమిషనర్ ఎం.జయకృష్ణ గురువారం పరిశీలించారు. పార్క్‌లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్క్‌లో త్రాగునీటి సదుపాయం కల్పించాలని, కూర్చోవడానికి బెంచీలు తక్కువగా ఉన్నందున మరిన్ని ఏర్పాటు చేయాలని వాకర్స్ కోరారు. అలాగే యోగా చేసుకునేందుకు ప్రత్యేక సదుపాయం కల్పించాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పార్క్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు కమిషనర్ సూచించారు. పార్క్ ముందు వాహనాలను ఇష్టానుసారంగా నిలుపుతున్నారని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తెలియజేయగా, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, డీఈ రమణ, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, సిబ్బంది ఉన్నారు.

### గోవింద ధామానికి ఐదు లక్షలు విరాళంఅందించిన వెంకటరెడ్డి..!



ప్రజా భూమి ప్రతినిధి-చంద్రగిరి

చంద్రగిరిలో శరవేగంగా రూపుదిద్దుకుంటున్న గోవింద ధామానికి (కైలాస ధామం) మామండూరు గ్రామానికి చెందిన వెంకట రెడ్డిరూ"5,01,116/-లు విరాళముగా ఇచ్చారు. ఈ విరాళమును తన భార్య డాక్టర్ ఎం. శ్రీదేవి రెడ్డి జ్ఞాపకార్థం ఆయన ఈ విరాళంను గురువారం గోవింద ధామం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ఎంతో మంచి ఆలోచనతో ఈ గోవింద ధామం నిర్మాణానికి పూనుకోవటం ఎంతో హర్షించ తగ్గ విషయం అన్నారు. భారీ అంచనా వేయంతో నిర్మిస్తున్న ఈ బృహత్కర కార్యక్రమానికి దాతలు ముందుకొచ్చి విరివిగా విరాళాలు అందించి తొందరలో పనులు పూర్తయ్యేలా సహకరించాలని కోరారు.విరాళ దాత వెంకటరెడ్డిని విరాళం అందించటానికి చొరవ చూపిన నరసంగాపురం గ్రామానికి చెందిన వెంకటమునిరెడ్డికి శాసనసభ్యులు పులివర్తి నాని, కమిటీ సభ్యులు కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కైలాసధామం కమిటీ చైర్మన్ వీరంగారి రమేష్ రెడ్డి, కార్యదర్శి నాగరాజ నాయుడు, కోశాధికారి ఓంకార్ భరత్ రాజ్, కమిటీ సభ్యులు గౌస్ బాష, తెదేపా నాయకులు చెంచయ్య నాయుడు, సక్కూరు ధనంజయ రెడ్డి, ఉగ్రాణం గురునాథరెడ్డి, శంకర్ రెడ్డి, సైట్ ఇంజనీర్ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

### కరువు మండలాలుగా ప్రకటించాలి

### 11 తేదీన జరిగే ధర్నాను జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి-శ్రీ కాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి ఏపీ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలువ లో భాగంగా ఈనెల 11వ తేదీన స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను రైతులు వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఎం శివకుమార్ పిలుపు నివ్వడం జరిగింది ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షబావ పరిస్థితులును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే కరువు మండలాలను ప్రకటించాలని జరిగే ధర్నాను ఉపాధి హామీ కూలీలు రైతులు కవులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు పాల్గొంటారని తెలియజేశారు.

## పిల్లల ఆకలి కంటే ఉపాధ్యాయుల పనులే ముఖ్యమా?

- నిబంధనలు గాలికి.. పాఠశాలల నుంచి ఇష్టారాజ్యంగా వెళ్లిపోతున్న టీచర్లు!
- మధ్యాహ్న భోజనం కోసం గంటల తరబడి ఎదురు చూసిన విద్యార్థులు
- బాధ్యులపై చర్యలకు విద్యాశాఖ ఎందుకు వెనుకడుగు?

ప్రజా భూమి ప్రతినిధి-నాయుడుపేట

నాయుడుపేట ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు విద్యతో పాటు కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. అయితే నాయుడుపేట పట్టణంలోని రాజగోపాలపురం ప్రత్యేక ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకున్న ఘటన చూస్తే.. విద్యార్థుల సంక్షేమంపై కొందరు ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిర్ణీత సమయంలో అందాల్సి ఉండగా, మధ్యాహ్నం 12 గంటలకు అందాల్సిన భోజనం సుమారు 1.10 గంటలకు చేరుకోవడంతో విద్యార్థులు ఆకలితో ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు భోజనం సకాలంలో అందేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, సంబంధిత సమయంలో పర్యవేక్షణలో లోపం కనిపించిందని వారు వాపోతున్నారు.

**పిల్లలు ఆకలితో ఉంటే.. ఉపాధ్యాయులు ఎక్కడ?**

ఇంతకంటే ఆందోళన కలిగించే అంశం పాఠశాలలో కొందరు ఉపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల సమయాల్లో బయటకు వెళ్లిపోతున్నారన్న తల్లిదండ్రుల ఆరోపణలు. పిల్లల తరగతులు, వారి భద్రత, మధ్యాహ్న భోజనం, విద్యా ప్రగతి వంటి అంశాలను పక్కనపెట్టి పాఠశాల నుంచి బయటకు వెళ్లడం నిజమైతే.. ఇది సాధారణ నిర్లక్ష్యంగా తీసుకోవాల్సిన విషయం కాదని తల్లిదండ్రులు అంటున్నారు.ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో వేతనాలు తీసుకుంటూ, విధి నిర్వహణ సమయంలో పాఠశాలలో అందుబాటులో లేకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయుల వ్యక్తిగత కార్యక్రమాలు, ఇతర వ్యవహారాల కంటే పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం కాదా? అని నిలదీస్తున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు, విధి నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు వంటి అంశాలను పర్యవేక్షించాల్సిన విద్యాశాఖ అధికారులు ఉన్నప్పటికీ.. ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయంటే క్షేత్రస్థాయి పర్యవేక్షణ ఏ మేరకు జరుగుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కొంతమంది ఉపాధ్యాయులు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఎవరైనా విధులకు గైర్హాజరవుతున్నారా? అనుమతి లేకుండా పాఠశాల నుంచి బయటకు వెళుతున్నారా? పాఠశాల సమయాల్లో ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటున్నారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వారు అంటున్నారు.



**ఫిర్యాదులు నిజమైతే కఠిన చర్యలు తప్పవు**

విద్యార్థులకు సమయానికి భోజనం అందకపోవడం, ఉపాధ్యాయులు విధి సమయంలో పాఠశాలలో అందుబాటులో లేకపోవడం వంటి ఆరోపణలు నిజమైతే.. బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు ఇకనైనా క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లు, బయోమెట్రిక్ వివరాలు, పాఠశాల సమయాల్లో వారి హాజరు, మధ్యాహ్న భోజన నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించాలి. ఆరోపణలు వాస్తవమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.పిల్లల ఆకలి, చదువు, భవిష్యత్తుతో చెలగాటమాడే హక్కు ఎవరికీ లేదు. ప్రభుత్వ పాఠశాల అంటే ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా వచ్చి వెళ్లే ప్రదేశం కాదని, అది విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే పవిత్రమైన బాధ్యతా స్థలం అని అధికారులు గుర్తించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.ఇకనైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు "చూద్దాం.. చేద్దాం" అంటూ కాలయాపన చేయకుండా, ఈ ఘటనపై తక్షణ విచారణ చేపట్టి, తప్పు చేసిన వారు ఎవరైనా సరే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## రసాయన, జీవ శాస్త్రాల్లో నూతన అధ్యాయం..!!

### ఎంబియులో వైభవంగా 3 రోజుల 'ఐసిఏటిఎస్ -2026' అంతర్జాతీయ సదస్సు ప్రారంభం!

ప్రజా భూమి ప్రతినిధి-చంద్రగిరి

మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ఆధ్వర్యంలో "ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఇన్నోవేషన్స్ ఇన్ అడ్వాన్స్డ్ టెక్నాలజీస్ ఫర్ సస్టైనబుల్ సొసైటీ ఇన్ కెమికల్ అండ్ బైలాజికల్ సైన్సెస్ (ఐసిఏటిఎస్-2026)" పేరిట మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు గురువారం ఉదయం కోలాహలంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా వేదికపై ఉన్న పలువురు ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించి, సదస్సుకు సంబంధించిన ప్రత్యేక జ్ఞాపికను (సావనీర్) ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మోహన్ బాబు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. వెంకట రమణ మాట్లాడుతూ, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో వస్తున్న వేగవంతమైన మార్పులను విద్యార్థులు, పరిశోధకులు ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. సమాజంలో ఎదురవుతున్న పలు సవాళ్లకు రసాయన, జీవ శాస్త్రాల ద్వారా సుస్థిర పరిష్కారాలు కనుగొనాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకు ఇటువంటి అంతర్జాతీయ వేదికలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని ఉన్నతమైన పరిశోధనల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మలేషియాలోని యూనివర్సిటీ కౌలాలంపూర్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రతినిధి డాక్టర్ మలార్విలి సెల్వరాజా మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల పరిశోధకులు పరస్పరం ఆలోచనలు పంచుకోవడం వల్ల సరికొత్త ఆవిష్కరణలకు మార్గం సుగమమవుతుందని తెలిపారు.



మానవాళికి ఉపయోగపడే సాంకేతికతను అభివృద్ధి చేయడంలో రసాయ న మరియు జీవ శాస్త్రాల పాత్ర కీలకమైనదని ఆమె ఉద్ఘాటించారు.ఈ సదస్సులో తిరుపతి ఐఐటీ విసి డాక్టర్ గురుదీపన్, చెన్నై సిఎస్ఐ ఆర్ ప్రతినిధి డాక్టర్ ఏ. జ్ఞానమని, కల్పకం అటామిక్ రీసెర్చర్ ఆనంద కుమార్, ఎంబియు రిజిస్ట్రార్ సారథి, కో-కన్వినర్ ఆరోగ్య విజయనంద్ తదితర ప్రముఖులు, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

### తొట్టంబేడు మండలాన్ని సర్ సర్వేను పరిశీలించిన సెంట్రల్ జాయింట్ సెక్రటరీ.



ప్రజా భూమి ప్రతినిధి-తొట్టంబేడు

దేశవ్యాప్తంగా జరుగుతున్న సర్ పక్రియలో భాగంగా తొట్టంబేడు మండలంలో సర్ పక్రియ విధానాన్ని పరిశీలించిన సెంట్రల్ జాయింట్ సెక్రటరీ మోహన్ కుమార్ తివారీ. ఓ ఆర్ జి ఐ అడిగిన ప్రశ్నలకు మండల తహశీల్దారు భారతీ వివరణ ఇస్తూ మండలంలో జరుగుతున్న సర్ సర్వే కార్యక్రమం ఎటువంటి అవరోధాలకు అనుమానాలకు తావు లేకుండా ఏ రాజకీయ పార్టీల ప్రలోభాలకు గురి కాకుండా సర్ సర్వే నిర్వహించడం జరుగుతోందని చెప్పడం జరిగింది. ఈ సర్వేలో అనిల్,రమాదేవి, సీనియర్ రిసెర్చ్ ఆఫీసర్స్ హైదరాబాదు వారు పాల్గొన్ని సర్వేలో జరుగుతున్న తప్పిదాలు పునరావృతం కాకుండా చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పై సమావేశానికి ఎస్ఓ బాధ్యత వహించడం జరిగింది.

## అరక్కోణం-రేణిగుంట 3వ, 4వ రైల్వే లైన్లకు కేంద్ర కేబినెట్ ఆమోదం

- చిత్తూరు పార్లమెంట్‌కు చారిత్రాత్మక రైల్వే వరం
- ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు

ప్రజా భూమి ప్రతినిధి-చిత్తూరు

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాల మధ్య చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం వ్యూహాత్మక రైల్వే గేట్‌వేగా అభివృద్ధి చెందనుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు తెలిపారు.అరక్కోణం-రేణిగుంట 3వ, 4వ రైల్వే లైన్లకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించడం చిత్తూరు జిల్లాకు చారిత్రాత్మక వరమని పేర్కొన్నారు. రూ.1,936 కోట్ల అంచనా వ్యయంతో 77 కిలోమీటర్ల మేర ఈ రైల్వే లైన్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ మార్గం చిత్తూరు పార్లమెంట్ పరిధిలోని నగరి నియోజకవర్గం, పుత్తూరు మీదుగా సాగనుందని వెల్లడించారు.కొత్త రైల్వే లైన్లతో రద్దీ తగ్గడంతో పాటు రైళ్ల వేగం, సమయపాలన మెరుగుపడి, కొత్త రైళ్లకు అవకాశం కలుగుతుందని తెలిపారు. చిత్తూరు లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చెందేందుకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని, పరిశ్రమలు, వేర్‌హౌస్‌లు, కోల్డ్‌స్టోరేజీలు, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందన్నారు.చిత్తూరు మామిడి, టమాటా, పాల ఉత్పత్తులు, గ్రానైట్ తదితర రంగాలకు వేగవంతమైన, తక్కువ ఖర్చుతో సరుకు



రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. తిరుపతి, కాణిపాకం, హార్సిలీహిల్స్ తదితర పర్యాటక ప్రాంతాలకు కనెక్టివిటీ మెరుగుపడి పర్యాటక రంగం, ఉపాధి అవకాశాలు అభివృద్ధి చెందుతాయని చెప్పారు. నిర్మాణ దశలో వందలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభించడంతో పాటు దీర్ఘకాలంలో పరిశ్రమలు, లాజిస్టిక్స్, సేవారంగాల్లో కొత్త ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని ఎంపీ వివరించారు.వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా ఈ ప్రాజెక్టు కీలక ముందడుగని పేర్కొన్న దగ్గుమళ్ల ప్రసాదరావు, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సమన్వయం చేస్తానన్నారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు కృతజ్ఞతలు తెలిపారు.

## పోషకాహారంతోనే చిన్నారులకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు

- పోషణ మాసోత్సవాల్లో భాగంగా తల్లులకు అవగాహన
- సూపర్వైజర్ ఆర్. సుజనా ఆధ్వర్యంలో కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి -గూడూరు

పోషణ మాసోత్సవాల్లో భాగంగా చిన్నారులకు అందించాల్సిన ఆహార వైవిధ్యం, తగిన ప్రోటీన్‌పై తల్లులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని గూడూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అశోక్‌నగర్ సెక్టార్ నందలి నలజాలమ్మవీధి, చాకలిపాలెం అంగన్వాడీ కేంద్రాలలో సూపర్వైజర్ ఆర్. సుజనా ఆధ్వర్యంలో నిర్వహించారు.సెప్టెంబర్ 9వ తేదీ నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోషణ మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా తల్లులను సమావేశపరిచి, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం, శారీరక--మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం ప్రాధాన్యతపై సూపర్వైజర్ ఆర్. సుజనా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆర్. సుజనా స్వయంగా తల్లులతో సమావేశమై, పిల్లల రోజువారీ ఆహారంలో వైవిధ్యం ఉండేలా చూడాలని సూచించారు. ఒకే రకమైన ఆహారాన్ని అందించకుండా



పప్పుధాన్యాలు, గుడ్లు, పాలు, పెరుగు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను వయస్సుకు అనుగుణంగా అందించాలని వివరించారు.చిన్నారుల ఎదుగుదలకు తగినంత ప్రోటీన్ అందించడం ఎంతో ముఖ్యమని ఆమె తెలిపారు. ప్రోటీన్ శరీర నిర్మాణం, కండరాల అభివృద్ధి, శారీరక ఎదుగుదలతో పాటు రోగనిరోధక శక్తి పెంపునకు దోహదపడుతుందని తల్లులకు వివరించారు. అందుబాటులో ఉన్న స్థానిక ఆహార పదార్థాలతోనే పిల్లలకు పోషక విలువలు కలిగిన వైవిధ్యభరితమైన ఆహారాన్ని అందించవచ్చని సూచించారు.చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు తల్లులు పిల్లల ఆహారం, ఆరోగ్యం, ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూపర్వైజర్ ఆర్. సుజనా సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార సేవలను తల్లులు సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు తీసుకువచ్చి వారి ఎదుగుదలను పర్యవేక్షించాలని కోరారు.పిల్లలకు కేవలం కడుపు నిండే ఆహారం కాకుండా, అన్ని రకాల పోషకాలు సమతుల్యంగా లభించే ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పునాది వేయవచ్చని ఆమె పేర్కొన్నారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ విషయంలో తల్లులు, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.పోషణ మాసోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఇటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా తల్లుల్లో పోషకాహారంపై అవగాహన పెంపొందించి, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీనర్సమ్మ, సాలిరత్నం, ఏఎన్ఎం రాధిక, ఆశా కార్యకర్తలు ,తల్లులు పాల్గొన్నారు.

**"మన అంగన్వాడీ - మన బాధ్యత"**

పోషకాహారం ప్రతి బిడ్డ హక్కు. ఆరోగ్యకరమైన బాల్యం మనందరి బాధ్యత.

### పలు వివాహ - నిశ్చితార్థ వేడుకల్లో జనసేన నాయకుడు దండి నరేంద్ర



ప్రజా భూమి ప్రతినిధి-శ్రీకాళహస్తి టౌన్

వధూవరుల కుటుంబాల ఆహ్వానం మేరకు సూళ్లూరుపేట, తిరుపతి, వెంకటగిరి ప్రాంతాల్లో జరిగిన వివాహ, నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.రవళి - వంశీకృష్ణ ఏ సూళ్లూరుపేట శ్రావణి-నరేష్ ఏ తిరుపతి వినీష - సురేంద్ర ఏ వెంకటగిరి (నిశ్చితార్థం)ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ, వారి సంతోషంలో భాగస్వామ్యమయ్యారు.నూతన దంపతుల వైవాహిక జీవితం ప్రేమ, అన్యోన్యత, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.



# 52 వార్డులు.. 156 పోలింగ్ కేంద్రాలు

## -వెయ్యిలోపు ఓటర్లు ఉండేలా ఏర్పాట్లు
## -పదవ వార్డులో 4, 19 వార్డులో 2 పోలింగ్ కేంద్రాలు
## -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘంలో జరగనున్న సాధారణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. గతంలో 38 వార్డులు ఉండగా ప్రస్తుతం 52 వార్డులకు పెంచిన నేపథ్యంలో మొత్తం 156 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించినట్లు చెప్పారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఒక్కో ఓటరు కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్ ఎన్నికలకు రెండు ఓట్లు వేయాల్సి ఉన్నందున ఒక్కో పోలింగ్ కేంద్రంలో సాధ్య మై నంత వరకు వెయ్యిలోపు ఓటర్లు ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. గురువారం తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఎన్నికల ఏర్పాట్ల వివరాలను వెల్లడిం చారు. ప్రతి వార్డుకు మూడు పోలింగ్ కేంద్రాల చొప్పున మొత్తం 156 కేంద్రాలను ప్రతిపాదించా మని కమిషనర్ తెలిపారు. ఓటర్ల సంఖ్యను బట్టి 10వ వార్డులో నాలుగు పోలింగ్ కేంద్రాలు, 19వ వార్డులో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 1,31,427 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో సగటున 842 మంది ఓటర్లు ఉండేలా ఏర్పాట్లు చేశామన్నారు. అయితే 19వ వార్డులోని రెండో పోలింగ్ కేంద్రంలో 1,063 మంది, 29వ వార్డులోని మొదటి పోలింగ్ కేంద్రంలో 563 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాలను సాధ్యమైనంత వరకు ప్రభుత్వ పాఠశాలలు, అంగ న్వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామని మల్లికార్జున తెలిపారు. ప్రభుత్వ భవనా లు అందుబాటులో లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయంగా పాఠశాలలను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఇందిరమ్మ కాలనీలోని లోటస్ పాఠశాలలో 1వ వార్డుకు, డీబీ కాలనీ లోని చిన్మయ పాఠశాలలో 13వ వార్డుకు, లక్ష్మీపురంలోని రైల్వే పాఠశాలలో 16వఖ వార్డుకు, పళనినగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో 26వ వార్డుకు, హౌసింగ్‌బోర్డులోని జ్ఞానజ్యోతి పాఠశాలలో 27వ వార్డుకు, 37, 39వ వార్డులకు సంబంధించి సరస్వతి విద్యామందిర్‌లో పోలింగ్ఖ కేంద్రాలను ప్రతిపాదించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆమోదంతో పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను ప్రజలు, రాజకీయ పార్టీల పరిశీలనకు ప్రచురించినట్లు కమిషనర్ తెలిపారు.

ఈ జాబితాను మున్సి పల్ఖ కార్యాల యంతో పాటు జిల్లా కలెక్టరేట్, పెనుకొండ ఆర్డీవో కార్యాలయం, హిందూపురం తహసీల్దార్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, జిల్లా కోర్టు, మున్సిఫ్ మేజిస్ట్రేట్ న్యాయ స్థానం, తపాలా కార్యాలయాలు, గ్రంథాలయాలు, బ్యాంకుల్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పా రు. శుక్రవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కమిషనర్ ఛాంబర్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల ముసాయిదాపైఖ వారి సూచనలు, అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. అదే రోజు వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు ఉంటే అధికారులకుబు తెలియజేయాలని కోరారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం జిల్లా కలెక్టర్ ఆమోదంతో సెప్టెంబర్ 13న పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రచురిస్తామని వెల్లడించారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ఎన్నికల సంఘం, మున్సిపల్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పురపాలక సంఘ పరిధిలో ఓటర్ల కుల సర్వే నిర్వహిస్తున్నట్లు మల్లికార్జున తెలిపారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు ప్రక్రియ చేపట్టినట్లు చెప్పారు. సెప్టెంబర్ 13 నాటికి ఈ ప్రక్రియను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి సెప్టెంబర్ 14న ప్రజలు, రాజకీయ పార్టీల పరిశీలనకు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. దీనిపై వ్యక్తిగతంగా అభ్యం తరాలు తెలిపేవారు ఫారం–2లో, రాజకీయ పార్టీల తరఫున అభ్యంతరాలు తెలిపేవారు ఫారం–3లో అభ్యంతరాలను సమర్పించాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలపై విచారణ నిర్వహించిన అనంతరం సెప్టెంబర్ 21న తుది జాబితాను ప్రచురిస్తామని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్, టీపీఓ అబ్దుల్ సత్తార్, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మస్థైర్యంతో ఆత్మహత్యలకు అడ్డుకట్ట

## -ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆఫ్తాబ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సమస్యలు ఎదురైనప్పుడు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా వాటి పరిష్కారానికి మార్గాలను అన్వేషిస్తే ఆత్మహత్యలను దూరం చేయవచ్చని హిందూపురం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆఫ్తాబ్, మానసిక వైద్యురాలు జీవన ఆరంభ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు ఆత్మహ త్యల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భగవంతుడు ప్రసాదించిన ప్రాణం ఎంతో విలువైనదని, సంపూర్ణ ఆయుష్షు పొందే వరకు ప్రతి ఒక్కరూ జీవితా న్ని కాపాడుకోవాలని సూచించారు. కుటుంబ సమస్యలు, మానసిక ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, మాదకద్రవ్యాల వినియోగం తదితర కారణాలతో కొందరు తీవ్రంగా కుంగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.

ఎలాంటి సమస్య ఎదురైనా ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని, కుటుంబ సభ్యులు, స్నేహితులు, వైద్యుల సహాయం తీసుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే పిల్లలను గెలుపోటములను సమానంగా స్వీకరించేలా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడా కారులు గెలుపోటములను సమానంగా స్వీకరించడం ద్వారా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకుంటారని, అదే విధంగా పిల్లల్లోనూ చిన్ననాటి నుంచే మానసిక ధైర్యాన్ని పెంచాలని సూచించారు. సమస్యలకు పరిష్కారం ఉందనే నమ్మకం కల్పించడం ద్వారా ఆత్మహత్య ఆలోచనలను దూరం చేయవచ్చన్నారు. మానసిక ఒత్తిడి, ఆత్మహత్య ఆలోచనలు లేదా ఇతర మానసిక సమస్యలు ఉన్నవారు ప్రభుత్వం అందుబాటు లోకి తీసుకొచ్చిన 14416 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి నిపుణుల సలహాలు, సూచనలు పొందవచ్చని తెలిపారు. ఈ సేవ 24 గంటలూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మానసిక వైద్యురాలు జతశ్విని, సోమశేఖర్, రిజ్వాన్ భాషా, కవితమ్మ తదితరులు పాల్గొన్నారు.




# రక్తదానానికి కదిలిన విద్యార్థిలోకం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తం అందించి ప్రాణాలను కాపాడేందుకు యువత ముందుకు రావాలని సత్యసాయి సమితి సభ్యులు పిలుపుని చ్చారు. ఎస్‌డీజీఎస్ కళాశాలలో సత్యసాయి సమితి ఆధ్వర్యంలో గురువారం రక్తదాతల నమోదు కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించగా, 80 మంది విద్యార్థులు రక్తదాతలుగా తమ వివరాలను నమోదు చేసుకున్నారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లా డుతూ ప్రమాదాలు, ప్రసవాలు, శస్త్రచికిత్సలు, తీవ్రమైన రక్తహీనత తదితర సందర్భాల్లో రక్తం అందు బాటులో ఉండటం ఎంతో కీలకమన్నారు. రక్తం కొరతను అధిగమించేందుకు యువత బాధ్యతగా రక్తదాతలుగా నమోదు కావాలని సూచించారు. ప్రతి విద్యార్థి తన రక్తవర్గంతో పాటు పేరు, ఫోన్ నంబర్, ఈమెయిల్, చిరునామా వివరాలను నమోదు చేసుకోవడంతోపాటు తమ గ్రామాల్లోనూ రక్తదా తల వివరాలను సేకరించాలని కోరారు. కార్యక్ర మంలో కళాశాల అధ్యక్షులు రేవూరి చంద్ర మోహన్, కార్యదర్శి బైసాని రాంప్రసాద్ సహకారం అందించారు. సత్యసాయి సమితి సభ్యులు కేవీ బద్రీనాథ్, ఎం.వి. సుబ్రహ్మణ్యం, అరుణ్‌కుమార్, సాయికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోలయ్య, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. నాగేంద్రకుమార్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త బి. రాజన్న, గణిత అధ్యాపకులు జేఎస్‌వీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.



# పుస్తక పఠనంతోనే విజ్ఞానం

## -డాక్టర్ సి.ఏ. ప్రసాద్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని డాక్టర్ సి.ఏ. ప్రసాద్ పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ల ద్వారా చదవడం కంటే పుస్తకాలను చదివే అలవాటు చేసుకుంటే ఆరోగ్యంతోపాటు ఆలోచనా శక్తి, సృజనాత్మకత పెరుగుతాయని విద్యార్థులకు సూచించారు. హిందూపురం మండలంలోని బసవ న్నపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. పాఠశాలకు చేరుకున్న డాక్టర్ సి.ఏ. ప్రసాద్‌కు మండల విద్యాశాఖ అధికారులు డాక్టర్ హెచ్. గంగప్ప, ప్రకాష్, ప్రధానోపాధ్యా యులు శ్రీలక్ష్మి, రాజశేఖర్‌రెడ్డి, పీడీ సురేష్ తదితరులు స్వాగతం పలికారు. ఇటీవల ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ నిర్మించిన పాఠశాల గ్రంథాలయాన్ని ఆయన పరిశీలించి, అక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలను చూశారు. గ్రంథాలయాన్ని చక్కగా నిర్వహిస్తున్న తీరును అభినందించారు. విద్యా ర్థులు గ్రంథాలయం నుంచి పుస్తకాలను తీసుకెళ్లి చదివిన అనంతరం తిరిగి అందజేస్తున్న విధానం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించి వారితో మమేకమై పలు అంశాలపై చర్చించారు. పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానం విస్తరించడంతోపాటు సృజనాత్మక ఆలో చనలు పెరుగుతాయని తెలిపారు. యోగా, వ్యాయామం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లతోపాటు పుస్తక పఠనాన్ని కూడా విద్యార్థులు తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు స్వయంగా గీసిన చిత్రాలు, రాసిన చిన్నచిన్న కవితలను ఆయన ఆసక్తిగా పరిశీలించి సేకరించారు. ఈ సందర్భంగా షీరోస్ పుస్తకాన్ని డాక్టర్ సి.ఏ. ప్రసాద్ ఉపాధ్యాయురాలు యాస్మిన్‌కు బహూకరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం షాపులను రెన్యూవల్ చేసుకోవాలి

## -ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్.కె.డి. ప్రసాద్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత మద్యం షాపుల లైసెన్సుల ను మరో ఏడాది పాటు రెన్యూవల్ చేసుకునేం దుకు అవకాశం క ల్పించిందని అనంతపురం జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూ టీ కమిషనర్ ఎన్.కె.డి. ప్రసాద్ తెలిపారు. కావున మద్యం షాపుల లైసెన్సుదారులు తమ షాపులను తప్పనిస రిగా రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. గురువారం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో స్థానిక సిబ్బందితో కలిసి పట్టణంలోని మద్యం షాపుల లైసెన్సుదారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం షాపుల రెన్యూవల్‌కు సంబంధించిన విధివిధానాలను లైసెన్సుదారులకు వివరించారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకుని ప్రతి ఒక్కరూ తమ మద్యం షాపుల లైసెన్సులను రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. ఒకవేళ మద్యం షాపుల లైసెన్సులను రెన్యూవల్ చేసుకోకపోతే ప్రభుత్వ నిబంధనలు, ఆదేశాల మేరకు ఆయా షాపులపై తదుపరి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు. సమావేశంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, మద్యం షాపుల లైసెన్సుదారులు పాల్గొన్నారు.



# మహిళలు హక్కులపై అవగాహన పెంచుకోవాలి

## -గృహహింస, బాల్యవివాహాలపై అవగాహన

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహిళలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అనంతశక్తి సొసైటీ ప్రతినిధులు సూచించారు. మండలంలోని పైడేటి గ్రామంలో గురువారం అనంత శక్తి సొసైటీ ఆధ్వర్యంలో రొద్దం, పరిగి మండలాల సీఈఓలు లావణ్య, గంగరత్న, అధ్యక్షురాలు సుశీలమ్మ పర్యవేక్షణలో మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మహిళలపై సమాజంలో జరుగుతున్న వివక్ష, హింసను ప్రతిబింబిస్తూ నాటిక ప్రదర్శిం చారు. గృహహింస, బాల్యవివాహాలు, లింగ సమానత్వం, మహిళల నిర్ణయాధి కారం తదిత ర అంశాలను నాటిక ద్వారా వివరించి, వాటిపై మహిళలతో చర్చించారు. సీఈఓ లావణ్య మా ట్లాడు తూ సమాజంలో మహిళలు సగభాగమని, పురుషులతో సమానంగా మహిళలకు అన్ని హక్కు లు ఉన్నాయని తెలిపారు. కుటుంబం, సమాజం నుంచి మహిళలకు సహకారం, ప్రోత్సాహం అంది తే అన్ని రంగాల్లోనూ రాణించగలరన్నారు.

మహిళలు ఎలాంటి హింసకు గురైనా మౌనం వహిం చాల్సిన అవసరం లేదని, రక్షణ కల్పించేందుకు అనేక చట్టాలు ఉన్నాయని పేర్కొన్నారు. మహాశక్తి రవళి మాట్లాడుతూ, వంటపని, ఇంటిపని మహిళల బాధ్యత మాత్రమే కాదని, కుటుంబ సభ్యులందరూ సమానంగా బాధ్యతలు పంచుకోవాలని అన్నారు. చిన్నప్పటి నుంచే ఆడ, మగ పిల్లలను ఎలాంటి వివక్ష లేకుండా సమానంగా పెంచాలని నాగరత్నమ్మ సూచించారు. పిల్లలకు ఇంటి పనుల్లోనూ సమానంగా భాగస్వామ్యం కల్పించినప్పుడే సమానత్వ భావన పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, పాలకవర్గ సభ్యులు, సీఈఓ లావణ్య, మహాశక్తి ప్రతినిధులు గౌరీ, రవళి తదితరులు పాల్గొన్నారు.



# గుత్తి కోటకు అరుదైన గౌరవం.. స్మారక తపాలా బిళ్లకు కీలక ముందడుగు

## అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కృషికి మరో గుర్తింపు

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం జిల్లాకు చెందిన చారిత్రక వారసత్వ సంపద గుత్తి కోటకు జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకువచ్చే దిశగా కీలక ముందడుగు పడిందనీ అన్నారు ఎంపీ అంబికా. గుత్తి కోటపై స్మారక తపాలా బిళ్ల విడుదల చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ వాల్మీకి చేసిన ప్రతిపాదన కేంద్ర తపాలా శాఖలో కీలక దశకు చేరుకుంద అన్నారు. గుత్తి కోటపై స్మారక తపాలా బిళ్ల విడుదల చేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేంద్ర ప్రభుత్వానికి ప్రతి పాదన సమర్పించారు. ఈ ప్రతిపాదనపై కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ, తపాలా శాఖ పరిశీల న జరిపి, స్మారక తపాలా బిళ్ల విడుదలకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి ఆమోదం కోసం సమర్పించింది. తపాలా శాఖ అధికారిక నోట్‌లో గుత్తి కోట రాష్ట్రం లోని అతిపెద్ద కోటల్లో ఒకటిగా, 1921 నుంచి భారత పురావస్తు సర్వే శాఖ ఆధ్వర్యంలోని కేంద్ర రక్షిత స్మారక చిహ్నంగా ఉన్నట్లు పేర్కొంది. చాళుక్యులు, విజయనగర సామ్రాజ్యం, మొఘలులు, మరాఠా లు, బ్రిటిష్ పాలన వంటి అనేక చారిత్రక దశలకు గుత్తి కోట సాక్ష్యంగా నిలిచిందని గుర్తించింది. గుత్తి కోటలోని బహుళస్థాయి ప్రాకారాలు, బురుజులు, పురాతన మార్గాలు, నీటి నిల్వలు, చారిత్రక శ్రీ రఘునాథస్వామి ఆలయం వంటి నిర్మాణాలు దాని అపారమైన చారిత్రక, నిర్మాణ, సాంస్కృతిక ప్రాధాన్యతను ప్రతిబింబిస్తున్నాయని తపాలా శాఖ పేర్కొంది. గుత్తి కోటపై ఇప్పటివరకు స్మారక తపాలా బిళ్ల విడుదల కాలేదని కూడా తపాలా శాఖ అధికారికంగా నమోదు చేసింది. ఈ నేపథ్యంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రతిపాదనకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. 1 లక్ష బిళ్లల తప్పనిసరి కొనుగోలు నిబంధనకు మినహాయింపు స్మారక తపాలా బిళ్లల విడుదలకు సాధారణంగా అమల్లో ఉన్న 1 లక్ష బిళ్లల తప్పనిసరి కొనుగోలు నిబంధన నుంచి గుత్తి కోట ప్రతిపాదనకు మినహాయింపు ఇవ్వాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేంద్రాన్ని కోరారు. ఈ మినహాయింపుతో కూడిన ప్రతిపా దనను కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి ఆమోదం కోసం తపాలా శాఖ ఫైల్‌లో సమర్పించింది. గుత్తి కోటకు స్మారక తపాలా బిళ్ల విడుదలైతే అనంతపురం జిల్లా చారిత్రక, సాంస్కృతిక వారసత్వానికి దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు లభించడంతో పాటు, గుత్తి కోటను ప్రముఖ వారసత్వ, సాంస్కృతిక, విద్యా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు మరింత ప్రోత్సాహం లభించే అవకాశం ఉంది. అనంతపురం జిల్లాకు ఉన్న గొప్ప చారిత్రక వారసత్వాన్ని దేశవ్యాప్తంగా పరిచయం చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను. గుత్తి కోటపై స్మారక తపాలా బిళ్ల విడుదలకు ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ ప్రతిపాదనకు ఆమోదం లభిస్తే గుత్తి కోట చరిత్రకు, అనంతపురం జిల్లా ప్రజలకు ఇది ఒక ప్రత్యేక గౌరవంగా నిలుస్తుంది అని ఎంపీ అంబికా లక్ష్మీనారా యణ వాల్మీకి పేర్కొన్నారు. గుత్తి కోటకు స్మారక తపాలా బిళ్ల అనంతపురం చారిత్రక వారసత్వానికి జాతీయ గుర్తింపు దిశగా మరో కీలక అడుగు అని అన్నారు ఎంపీ అంబికా.



## ఎక్సైజ్ సీఐ సహకారంతో నిబంధనలకు తూట్లు

**కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ధ్రువకుమార్ రెడ్డి ఆరోపణ**

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల ఎక్సైజ్ సీఐ సహకారంతో వేంపల్లెలోని మద్యం షాపులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి ఆరోపించారు.వేంపల్లెలోని మద్యం దుకాణాలు ఉదయం 10 గంటలకు తెరవాల్సి ఉండగా, తెల్లవారుజామున 5 గంటలకే తెరిచి మద్యం విక్రయిస్తున్నారని, అర్ధరాత్రి వరకు మూయడం లేదని ఆయన తెలిపారు. ఎక్సైజ్ పోలీసులకు మామూళ్లు ఇస్తుండటం వల్లే వారు పట్టించుకోవడం లేదని విమర్శించారు.తెల్లవారుజామునే మద్యం అందుబాటులో ఉండటంతో మద్యానికి బానిసలైన వారు విపరీతంగా తాగి రోడ్లపై పడిపోతున్నారని, దీనివల్ల కుటుంబ కలహాలు కూడా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.నిబంధనల మేరకు మద్యం షాపులు నడిచేలా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగడంతో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ధ్రువకుమార్ రెడ్డి హెచ్చరించారు.

## టక్కోలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో 20 రోజులుగా విద్యుత్ అంతరాయం

**ప్రజాభూమి, సిద్ధవటం:**



మండలంలోని టక్కోలు గ్రామ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో గత 20 రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వైద్య సేవలకు వచ్చే పేషెంట్లు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లింగంపల్లి, దేగనవాండ్లపల్లె, కడపాయపల్లె తదితర గ్రామాల నుంచి ప్రతిరోజూ వివిధ అనారోగ్యాలతో పేషెంట్లు చికిత్స కోసం ఈ ఆరోగ్య మందిరానికి వస్తుంటారు. అలాగే బుధ, శనివారాల్లో చిన్నారులకు టీకాలు కూడా ఇక్కడే వేస్తుంటారు. విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో వైద్య సేవలకు అంతరాయం ఏర్పడటంతో పాటు పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ విషయంపై పి.కొత్తపల్లి వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మిని వివరణ కోరగా.. టక్కోలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో విద్యుత్ సమస్య ఉన్నది వాస్తవమేనని, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. త్వరితగతిన సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## చెత్త నిల్వలతో దుర్వాసన.. ప్రజలకు ఇబ్బందులు

**ప్రజాభూమి, సిద్ధవటం:**



మండలంలోని మాధవరం-1 గ్రామం రోడ్ నంబర్ 13లోని పాత గ్రామ పంచాయతీ భవనం సమీపంలో చెత్త నిల్వలు పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ తదితర వ్యర్థాలు పెద్దఎత్తున పేరుకుపోవడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తినడం వల్ల గోమాతలు మృతి చెందే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చెత్త నిల్వలను తొలగించాలని కోరారు. ఈ విషయంపై ఎంపీడీవో ఫణి రాజకుమారిని వివరణ కోరగా.. మాధవరం గ్రామంలో సమస్యలు అధికంగా వస్తున్నాయని, ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా గ్రామంలో ప్రతిరోజూ వచ్చే గ్రీన్ అంబాసిడర్ వాహనంలో వేయాలని సూచించారు. హైవే సమీపంలో డ్రైనేజీ స్తంభించిన విషయం తమ దృష్టికి వచ్చిందని, త్వరలో ప్రాంతాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## స్మార్ట్ కిచెన్‌లో మధ్యాహ్న భోజనం ట్రయల్ రన్

**ప్రజాభూమి, సిద్ధవటం:**



స్మార్ట్ కిచెన్ సెంటర్ నుంచి పాఠశాలలకు సరఫరా చేసే మధ్యాహ్న భోజనం నాణ్యత, రుచిని పరిశీలించేందుకు ట్రయల్ రన్ నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు ఎంపీడీఓ ఫణి రాజకుమారి తెలిపారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భోజనం తయారీ, సరఫరాలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, లోపాలు గుర్తిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ మెహెతాబ్ యాస్మిన్, ఏఓ సోమశేఖర్, పంచాయతీరాజ్ ఏఈ నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గురుప్రసాద్, పంచాయతీ కార్యదర్శి యాకూబ్, మాజీ సర్పంచ్ ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

## శిరిడీ సాయిబాబాకు విశేష పూజలు

**- ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన సాయినాథుడు**

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటగా వెలసిన శ్రీ శిరిడీ సాయిబాబా ఆలయంలో గురువారం విశేష పూజలు ఘనంగా నిర్వహించారు.శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి, సాయంత్రం 6 గంటలకు సంధ్యా హారతి, రాత్రి 9 గంటలకు శేజ్ హారతులు స్వామివారికి అర్పించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ.. ప్రతి గురువారం భక్తుల సహకారంతో ఆలయంలో అన్నదాన కార్యక్రమం విశేషంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటున్నా రని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## గండిక్షేత్రానికి భారీగా తరలివచ్చిన భక్తులు

**- పాపాగ్ని నదిలో పుణ్యస్నానాలు.. శ్రీ వీరాంజనేయ స్వామి దర్శనం**

**ప్రజాభూమి, చక్రాయపేట**



రాయలసీమలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో శ్రావణమాస ఉత్సవాలు శుక్రవారం ముగియనున్న నేపథ్యంలో గురువారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పాపాగ్ని నదిలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సహాయ కమిషనర్ విశ్వనాథ్, ఆలయ పాలకమండలి చైర్మన్ కల్లూరు వెంకటస్వామి ఏర్పాట్లు చేశారు. నిత్యాన్నదాన పథకం ద్వారా భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి మాట్లాడుతూ.. స్థలపురాణం ప్రకారం గండిక్షేత్రంలో స్వయంగా శ్రీరామచంద్రుడు శ్రీ వీరాంజనేయ స్వామిని ప్రతిష్ఠించారని తెలిపారు. పాపాగ్ని నదిలో స్నానమాచరించి శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసమన్నారు. శ్రీ వీరాంజనేయ స్వామికి శ్రావణమాసం ఎంతో ప్రీతికరమైనదని, అందుకే ప్రతి ఏటా శ్రావణమాస ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రావణమాస ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు గండిక్షేత్రానికి చేరుకుని శ్రీ వీరాంజనేయ స్వామిని దర్శించుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఓజోన్ డే, ఎల్ నినోపై క్విజ్ పోటీలకు అనూహ్య స్పందన

**ప్రజాభూమి, పులివెందుల:**

ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్విజ్ పోటీలకు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.ఎల్ నినో ప్రభావం, వరదలు, భూకంపాల అంశంపై జేఎన్టీయూ, ప్రభుత్వ మహిళా డిగ్రీ, ఉద్యానవన కళాశాల విద్యార్థులకు మూడు రోజుల పాటు ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. క్విజ్ మాస్టర్ గా విద్యావేత్త కృష్ణారెడ్డి వ్యవహరిస్తున్నారు.గురువారం మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన పోటీలను ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనిత, అధ్యాపకులు ఓబుల్ రెడ్డి, సేవాసమితి అధ్యక్షులు రాజు ప్రారంభించారు. ఆరు బృందాలుగా విద్యార్థినులు పాల్గొన్నారు.అనంతరం విజేతలను ప్రకటించారు. వారికి ఈ నెల 16న ఓజోన్ డే రోజు బహుమతులు అందజేయనున్నారు.

## విద్యార్థుల భోజనంపై దుష్ప్రచారం..

**వాస్తవాలు బయటపెట్టిన జెడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి**

**ప్రజాభూమి, లింగాల**



లింగాల మండలం పార్నపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిపోలేదంటూ జరుగుతున్న ప్రచారంపై పులివెందుల జెడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించి వాస్తవాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆలోచనతో పైలట్ ప్రాజెక్టుగా 'స్మార్ట్ కిచెన్' కార్యక్రమం ప్రారంభమైందని, పులివెందుల నియోజకవర్గంతో పాటు జిల్లాలో ఈ ప్రాజెక్టు ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందుతోందని తెలిపారు. భవిష్యత్తులో దీనిని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు.అయితే పాత వంట నిర్వాహకులు ఉపాధి కోల్పోతామనే భయంతో కావాలని పిల్లలకు అదనంగా వడ్డించి ఆహార కొరత సృష్టించి స్మార్ట్ కిచెన్ ను అప్రతిష్టపాలు చేసేందుకు కుట్ర పన్నుతున్నట్లు అధికారులు గుర్తించారని ఆమె ఆరోపించారు. ఇలాంటి కుట్రలకు పాల్పడవద్దని హెచ్చరించారు.చిన్న అంశాన్ని రాజకీయం చేసి కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి ప్రతిష్టను దెబ్బతీసేలా దుష్ప్రచారం చేయడం సరికాదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా 5-10% అదనపు భోజనం అందించేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.అలాగే పాఠశాల అభివృద్ధికి 20 ఫ్యాన్లు, లైట్లు, డస్ట్‌బిన్ల ఏర్పాటు, మరుగుదొడ్ల మరమ్మతులు 10-15 రోజుల్లో పూర్తి చేస్తామని, తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్ ను నెల రోజుల్లో అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.

## ప్రమాదాల పై అప్రమత్తంగా ఉండాలి

**విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన**

**సీఐ పురుషోత్తం రాజు**

**ప్రజాభూమి,పులివెందుల**



విద్యార్థులు సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్, రోడ్డు ప్రమాదాల పై అప్రమత్తం గా ఉండాలి అని సీఐ పురుషోత్తం రాజు అన్నారు. గురువారం పట్టణంలోని నారాయణ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పులివెందుల అర్బన్ సీఐ పురుషోత్తం రాజు ఎస్సై మధుసూదన్ రెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడు తూ ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లను నమ్మవద్దని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, ఓటీపీ, పాస్‌వర్డ్‌లను ఎవరికీ తెలియజేయకూడదని సూచించారు. సోషల్ మీడియాలో పరిచయం లేని వ్యక్తులతో స్నేహాలు చేయడం, వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు పంపడం వంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు.అదేవిధంగా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థినులు వేధింపులకు గురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావా లని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించడం, వాహనాలు అతివేగంగా నడపకపోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సీఐ పురుషోత్తం రాజు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం

**మూడు దుకాణాలు దగ్ధం, రూ.40 లక్షల ఆస్తి నష్టం**

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల పట్టణంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న భారీ అగ్నిప్రమాదం స్థానికంగా కలకలం రేపింది. పట్టణంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సమీపంలో ఉన్న దుకాణ సముదాయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.మంటలు వేగంగా వ్యాపించడంతో షామీర్ బైక్ వరల్డ్ మెకానిక్ షాపు, షా ఎంటర్‌ప్రైజెస్ హార్డ్‌వేర్ మరియు గ్లాస్ వర్క్స్ దుకాణాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి.హార్డ్‌వేర్ దుకాణంలోని విలువైన సామగ్రి, గ్లాస్ వర్క్స్ మెటీరియల్ పూర్తిగా కాలిపోయింది. బైక్ మెకానిక్ షాపులో రిపేర్ కోసం వచ్చిన సుమారు 18 ద్విచక్ర వాహనాలు మంటల్లో కాలిబూడిదయ్యాయి. ఈ ఘటనలో దాదాపు రూ.40 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా.

**అగ్నిమాపక సిబ్బంది శ్రమ:** విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చారు. పులివెందుల అగ్నిమాపక అధికారి సునీల్ కుమార్, వేంపల్లె అగ్నిమాపక అధికారి శివరామిరెడ్డి సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలు తీవ్రంగా ఉండటంతో సుమారు గంటపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు.సకాలంలో స్పందించడం వల్ల పక్కనే ఉన్న ఇతర దుకాణాలకు మంటలు వ్యాపించకుండా సుమారు రూ.12 లక్షల మేర ఆస్తి నష్టాన్ని నివారించినట్లు అధికారులు తెలిపారు.ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని అగ్నిమాపక అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. నిరుపేదలు నమ్ముకున్న దుకాణాలు కాలిపోవడంతో బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు, వ్యాపారస్తులు కోరుతున్నారు.

## నారాయణ పాఠశాలలో మహిళా భద్రతపై అవగాహన

**- శక్తి యాప్, 112, పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన**

**- సీఐ టి. నరసింహులు**

**ప్రజాభూమి, వేంపల్లె**




జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు మహిళలు, బాలికల భద్రతతో పాటు వివిధ నేరాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సీఐ టి. నరసింహులు ఆధ్వర్యంలో గురువారం స్థానిక పట్టణంలోని పాత గండి రోడ్డులోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహులు మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రతకు అందుబాటులో ఉన్న శక్తి యాప్ ప్రాధాన్యతను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు సమాచారం అందించి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. బాల్య వివాహాలు, గృహహింస, బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం (పోక్సో)పై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల విద్య, ఆరోగ్యం, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలు వెల్లడించవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె. నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై మహిళలకు అవగాహన కార్యక్రమం

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మణపల్లెలో మహిళా భద్రత, సైబర్ నేరాలు, చైన్ స్నాచింగ్‌లపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం అర్బన్ సీఐ పురుషోత్తం రాజు నిర్వహించారు.జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మహిళలు, బాలికల భద్రత కోసం ప్రతి ఒక్కరూ శక్తి యాప్ ను వినియోగించుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో యాప్ ద్వారా పోలీసులను సంప్రదించే విధానాన్ని వివరించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులను నమ్మవద్దని, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్ లను ఎవరికీ పంచవద్దని సూచించారు.చైన్ స్నాచింగ్, మొబైల్ స్నాచింగ్ నివారణకు విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకో వాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలని కోరారు

## ఆత్మహత్యలకు దూరంగా ఉండాలి

**- విద్యార్థులు దృఢ సంకల్పంతో ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి**

**- ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ**

**ప్రజాభూమి, వేంపల్లె**



స్థానిక పట్టణంలోని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని గురువారం నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉషశ్రీ మాట్లాడుతూ.. చిన్న చిన్న సమస్యలకు తొందరపాటు నిర్ణయాలు తీసుకుని యువత తమ బంగారు భవిష్యత్తును ఆత్మహత్యలతో నాశనం చేసుకోవడం బాధాకరమన్నారు. విద్యార్థులు దృఢ సంకల్పంతో ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతూ ఆత్మహత్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కుమార్ రాజా, జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్ షాజియా బేగం, నాగేంద్ర, మై భారత్ సమన్వయకర్త రాజారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులకు గడువు పెంచాలి

**సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ డిమాం**

**ప్రజాభూమి పోరుమామిళ్ల**




వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, డప్పు, చర్మ కళాకారులకు , పింఛన్ గడువు 30 రోజుల కేటాయించాలని సిపిఐవారం వ్యవధిలో ప్రభుత్వ సర్టిఫికెట్లు ఎలా వస్తాయి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులను గుర్తించి గడువు పెంచే ఆలోచన చేయాలని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్ లు విలేకరుల సమావేశంలో పాలక కూటమి ప్రభుత్వం నెలరోజులు గడువు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్లకు అవకాశం కల్పించడం సంతోషకరమే కానీ వారికి ఇచ్చిన గడువు కుల ధ్రువీకరణ పత్రం, ఇన్కమ్ సర్టిఫికెట్, ప్రభుత్వ అధికారులు ఇవ్వాలంటే 30 రోజులు గడువు ఉంటుంది అదికాక మూడు రోజులు నాలుగు రోజులు సెలవులు ఉండడం,సెలవులు అయిపోతే గడువు కూడా అయిపోతుంది అలాంటప్పుడు పెన్షన్ దారులకు మీరు ఎలా న్యాయం చేస్తారు ఒకసారి రాష్ట్ర ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి గడువు నెల రోజులు ఇవ్వాలని, తెలిపారు. సచివాలయంలో, తాసిల్దార్ కార్యాలయంలో విఆర్వోలు, ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు అలాగే తాసిల్దార్ కార్యాలయంలో సర్వరు ప్రాబ్లం, ఆన్లైన్ పనిచేయడం లేదు, సిస్టం సరిగా లేదు అని సచివాలయం సిబ్బంది పెన్షన్ దారులు వృద్ధులు, వికలాంగులను,, దళిత డప్పు కళాకారులు, చర్మకారులకు సమయం తక్కువ ఉన్నందువలన అప్లై కూడా చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని వారు ఆవేదన పొందుతున్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్క పింఛన్దారునికి పెన్షన్ ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సచివాలయానికి కొన్నే అని, ఆంక్షలు పెట్టి, అర్హులైన వారి నోట్లో మట్టి కొట్టవద్దని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ, ఏరియా కార్యవర్గ సభ్యులు జాకోబ్, పిడుగు పేరయ్య, సనమాల చెన్నయ్య, నరసింహులు ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నది లేనట్లు. లేనిది ఉన్నట్లు. చెప్పడంలో చంద్రబాబుకి మించిన వారు ఎవరూ లేరు

**ప్రజాభూమి పోరుమామిళ్ల**



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చంద్రబాబు. మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజల భూములను. కాజేయాలనుకున్నది అని చంద్రబాబు చెప్పడం. చూస్తుంటే. దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ప్రజల భూములను ప్రభుత్వం కాజేసిన దాఖలాలు ఎక్కడైనా ఉన్నాయా.టైటిలింగ్ యాక్ట్ తో రికార్డులు ధ్వంసం చేసిందని. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ చట్టాన్ని రద్దు చేయడం జరిగిందని.దశాబ్దాల. భూ సమస్యలను పరిష్కారం చేయడంజరిగిందని .హై సెక్యూరిటీ పాస్ పుస్తకాలు ఇస్తున్నాం చెప్పడం . 22ఏ జాబితా నుండి 16 లక్షల ఎకరాల భూములను విముక్తి చేయడం జరిగిందని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని ఇప్పటికీ .జీ.వో. వచ్చిందే కానీ .గైడ్లైన్స్ రాలేదని. ఒక్క ఎకరా కానీ. 22 ఏ . నుండి విముక్తి కాలేదని . తాను చేయని పనిని చేసినట్లు చెప్పుకోవడంలో చంద్రబాబుకు మించినవారు ఎవరూ లేరని. రాష్ట్రంలో రి సర్వే మొదలు పెట్టింది 2020 డిసెంబర్ 21న అప్పటి ఉమ్మడి కృష్ణాజిల్లా. తక్కెళ్ళపాడు లో. సరిహద్దురాయి పాతి. వైయస్ ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు-భూ రక్షణ-పథకాన్ని వైయస్ జగన్ ప్రారంభించారని. దేశ చరిత్రలోనే ఒకేసారి 14,000 మంది సర్వేలను ప్రత్యేకంగా నియమించారని. 3240 జి ఎస్ ఎస్ . రోపర్లు ను. వందలాది డ్రో లను.నాలుగు హెలికాప్టర్లు. రెండు విమానాల. ను .ఏర్పాటు చేయడం జరిగిందని. 30 లక్షల మంది రైతులకు .క్యూ.ఆర్. కోడ్. తో కూడిన భూహక్కు పత్రాలను ఇచ్చారు. 2022 సెప్టెంబర్ లో జారీ అయిన పాస్ పుస్తకాలపై క్యూ.ఆర్. కోడ్ .ఇప్పటికీ ఉందని. కేంద్రానికి లేఖ రాసి 500 కోట్ల రాయితీని తెచ్చుకున్నారని ఆ డబ్బులు వచ్చింది వైఎస్ జగన్ ప్రభుత్వం చేసిన పనికి అని. క్యూ.ఆర్. కోడ్. జియో .హద్దులు. ఏపీ.ఎం నంబర్లు ఆ మూడు ఎక్కడివో చంద్రబాబుకు తెలుసని. నవరత్నాల లోగో ఉంటే అది తప్పించడమే తప్ప . కొత్తగా చేసింది ఏమీ లేదని ఆ ప్రభుత్వంలో జరిగిందే. ఇప్పుడు ఈ ప్రభుత్వంలో చేస్తున్నారని. వచ్చేమార్చిలోగా అన్ని భూ సమస్యలను పరిష్కరిస్తానని. చెప్పారని ఇది సాధ్యమయ్యే పనేనా. 19 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన మీరు ఇప్పటికీ ప్రజలు మోసం చేస్తున్నారని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి విమర్శించారు.

## హామీలతో ఆశలు రేపి.. అమలులో వెన్నుపోటు

**- కూటమి ప్రభుత్వంపై వైకాపా ఫైర్**

**'వెన్నుపోటు పార్టీ - వెన్నుపోటు పాలన' పోస్టర్లను ఆవిష్కరించిన వై.ఎస్. మనోహర్ రెడ్డి**

**ప్రజాభూమి, పులివెందుల**



ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మున్సిపల్ వైకాపా ఇన్‌చార్జ్ వై.ఎస్. మనోహర్ రెడ్డి, బీసీ రాష్ట్ర విభాగం ఉపాధ్యక్షుడు వల్లెపు వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు గోటూరు చిన్నప్ప, రసూల్ ఆరోపించారు.గురువారం భాకరాపురంలోని జగన్ క్యాంపు కార్యాలయంలో 'వెన్నుపోటు పార్టీ - వెన్నుపోటు పాలన' పోస్టర్లను వైకాపా నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. సూపర్-6 హామీలతో పాటు మహిళలకు నెలకు రూ.1500, నిరుద్యోగ భృతి, ఎస్సీలకు 50 ఏళ్లకే పెన్షన్ వంటి హామీలతో ప్రజల్లో ఆశలు రేపి అధికారంలోకి వచ్చారని, అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించారని విమర్శించారు.ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రెడ్ బుక్ పేరుతో వైకాపా నాయకులపై అక్రమ కేసులు, దాడులు చేస్తూ రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆరోపించారు.హామీల అమలుపై వాస్తవ పరిస్థితులను, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ఈ పోస్టర్లు, బుక్‌లెట్లను విడుదల చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ఈ బుక్‌లెట్‌లోని అంశాలను ఇంటింటికీ తీసుకెళ్తామని, ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, వచ్చే ఎన్నికల్లో వైకాపా ఘన మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో దేరంగుల చంద్రమౌళి, మాజీ కోఆప్షన్ సభ్యుడు దాసరి చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్ రెడ్డి, నాగరాజు, శ్రీరాములు, కొంగనపల్లి మురళి, విజయ్ కుమార్, రవి, హరి, దాసరి ఈశ్వరయ్య తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మహత్యల నివారణపై విద్యార్థులకు అవగాహన

**మానసిక ఒత్తిడి సంకేతాలను ముందుగానే గుర్తించాలి.!**
**సకాలంలో సహాయం, వైద్య నిపుణుల సూచనలు ఎంతో కీలకం.!**




మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా వైజేఆర్ డీఎంఎస్ కళాశాల ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ పాలిటెక్నిక్‌లో గురువారం విద్యార్థులకు ఆత్మహత్యల నివారణ, మానసిక ఆరోగ్యంపై అవగాహనా సదస్సు నిర్వ హించారు. కృష్ణాజిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, కళాశాల సహకారంతో జిల్లా పోలీసు శాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం ఉపవి భాగ పోలీసు అధికారి ఎ. శ్రీనివాసరావు మాట్లాడుతూ యువతలో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఎదుర్కొనే మానసిక ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా కుటుంబ సభ్యులు, అధ్యాపకులు, స్నేహితులతో మాట్లాడాలని సూచించారు.కృష్ణా జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు సంచాలకురాలు ఐ. విమల మాట్లాడుతూ ఆత్మహత్యలను నివారించడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమన్నారు. మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని గుర్తించి వారికి ధైర్యం కల్పించడం, అవసరమైన సహాయం అందించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చన్నారు.మచిలీపట్నం వలయ పోలీసు అధికారి వి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆత్మహత్యకు దారితీసే ఆలోచనలు కలిగిన వారు ఒంటరిగా బాధపడకుండా తమకు నమ్మకమైన వ్యక్తులతో సమస్యను పంచుకోవాలని సూచించారు. సమస్యకు పరిష్కారం ఉంటుందని, జీవితంపై ఆశను కోల్పోవద్దని విద్యార్థులకు సూచించారు.జిల్లా ఆరోగ్య కార్యక్రమం మనోవిజ్ఞాన నిపుణుడు ఎ. అనంత్ కుమార్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి లక్షణాలను ముందు గానే గుర్తించడం ద్వారా ప్రమాదకర పరిస్థితులను నివారించవచ్చన్నారు. అవసరమైన సంద ర్భాల్లో మనోవిజ్ఞాన నిపుణుల సహాయం, వైద్యుల సూచనలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని వివరించారు. దిశ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శుశీల మాట్లాడుతూ యువత తమ భావోద్వేగాలను నియంత్రిం చుకోవడంతో పాటు ఇతరుల సమస్యలను కూడా సానుభూతితో వినాలని సూచించారు. ఆత్మహత్యల నివారణకు కుటుంబం, విద్యా సంస్థలు, సమాజం సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ అవగాహనా సదస్సు ద్వారా మానసిక ఆరోగ్యం, భావోద్వేగ శ్రేయస్సు, మానసిక ఒత్తిడి లేదా ఆందోళనకు సంబంధించిన సంకేతాలను ముందుగానే గుర్తించడం, సకాలంలో సహాయం పొందడం, అవసరమైన సంరక్షణ మరియు నిపు ణుల జోక్యం ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగా హన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షురాలు డాక్టర్ బి. నాగజ్యోతి, ముఖ్య నిర్వహణ అధికారి వీరమాచినేని కిరణ్, మానవీ య శాస్త్రాలు మరియు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అబ్దుల్ నబి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.




# మానసిక ఒత్తిడి రహిత జీవనమే సంపూర్ణ ఆరోగ్యం

విజయవంతంగా మానసిక ఆరోగ్య అవగాహన, శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ:

నేటి సమాజంలో తీవ్రమవుతున్న మానసిక ఒత్తిళ్లను జయించడానికి ప్రణాళికాబద్ధమైన జీవనశైలి, సమయపాలన అత్యంత అవసరమని ప్రముఖ మానసిక నిపుణులు అభిప్రాయపడ్డారు.గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికార యంత్రాంగం మానవ అభివృద్ధి సెల్ ఆధ్వర్యంలో ఆకర్ష ఫౌండేషన్ భాగస్వామ్యంతో జరిగిన స్ట్రెస్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో స్వర్ణ వార్డు కార్యదర్శులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య వక్త నవితాశ్రీ.. దాదాపు 25 నిమిషాల పాటు 'జాకబ్సన్ రిలాక్సేషన్', 'హిప్నోటిక్ రిలాక్సేషన్', యోగా, ధ్యాన విధానాలపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. సమయపాలన పాటిస్తే ఒత్తిడి లేకుం డా పనిసామర్థ్యాన్ని మరింత పెంచుకోవచ్చని ఆమె సూచించారు. కార్యక్రమానంతరం మానసిక ఆరోగ్య రంగానికి నవితాశ్రీ అందిస్తున్న సేవలకు గాను డాక్టర్ గర్రే శంకరరావు, డాక్టర్ టి.ఎస్. రావు, జగదీష్, నోడల్ ఆఫీసర్ జి. జ్యోతి ఆమెను సత్కరించి, జ్ఞాపిక అందజేశారు.

## మచిలీపట్నంలో డీఈవో సమీక్ష 'మిషన్ మార్చి-2027' లక్ష్యాల సాధనకు కార్యాచరణ



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల పనితీరును మెరుగుపరిచేందుకు, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పెంచేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ పార్క్‌లో డివిజన్ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు (MEOలు), ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కీలక పనితీరు సూచికల (KPI) పురోగతిపై సమగ్రంగా చర్చించారు.సమీక్షించిన ప్రధాన అంశాలు:పాఠశాలల పురోగతి: విద్యార్థుల నమోదు (Enrollment), నిరంతర హాజరు, FA-1 మార్కుల నమోదు పక్కాగా జరగాలి.సాంకేతికత - భోజన వసతి: LEAP యాప్ డౌన్‌లోడ్లు, మధ్యాహ్న భోజన పథకం (MDM) వినియోగం మరియు IVRS ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియలు వంద శాతం పూర్తి కావాలి. పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ప్రదర్శన కనబరిచేలా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.'మిషన్ మార్చి-2027' మరియు FLN శిక్షణపై ఆదేశాలు:ప్రత్యేక ప్రణాళిక: "మిషన్ మార్చి-2027" లక్ష్యాలను ప్రాధాన్యతగా తీసుకొని వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలి.FLN సేవలు: ప్రాథమిక విద్యార్థులకు ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (FLN) నైపుణ్యాలు పెంచేందుకు జిల్లా కలెక్టర్ నియమించిన వాలంటీర్ల సేవలను ఉపాధ్యాయులు సమర్థవంతంగా వినియోగించుకోవాలి.సమన్వయం: MEOలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు వాలంటీర్లు ఆశించిన లక్ష్యాలను సకాలంలో సాధించడానికి నిరంతరం పర్యవేక్షణ జరపాలి.ఈ సమావేశంలో ఉప విద్యాశాఖ అధికారి బి.ఎస్.సి. శేఖర్ సింగ్, మచిలీపట్నం డివిజన్ పరిధిలోని MEOలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోకవరం, తాళ్లపాలెం లలో వరి, వేరుశనగ పంటల పరిశీలన

**ప్రతి రైతు తప్పనిసరిగా 'ఈ-క్రాప్' నమోదు చేయించుకోవాలి**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కృష్ణా జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల బృందం గురువారం గోకవరం, తాళ్లపాలెం గ్రామా ల్లో విస్తృతంగా పర్యటించింది. జిల్లా జాయింట్ డైరెక్టర్ (JDA) జ్యోతిరమణి, డిప్యూటీ డైరెక్టర్ (DDA) నాగభూషణం, అసిస్టెంట్ డైరెక్టర్ (ADA) రమాదేవి, మండల వ్యవసాయ అధికారి (AO) ఎం. రామ్ కుమార్ స్థానిక పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు వరి, వేరుశనగ పంటల పెరుగుదలను, వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలకు ఎదురవుతున్న సమస్యలను నేరుగా రైతులను అడిగి తెలుసుకున్నారు. సాగునీటి లభ్యత, తేమ శాతాన్ని తనిఖీ చేశారు.అధికారుల ముఖ్య సూచనలు:తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు (JDA జ్యోతిరమణి):ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులందరూ తమ పంట వివరాలను తప్పనిసరిగా 'ఈ-క్రాప్' (e-Crop) లో నమోదు చేయించుకోవాలి. దీనికోసం రైతులు వెంటనే తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో (RSK) వ్యవసాయ అసిస్టెంట్లను సంప్రదించి నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని కోరారు.వేరుశనగలో 'వెడల్పాటి బోదెల' పద్ధతి (DDA నాగభూషణం):వర్షాభావ సమయంలో వేరు శనగ సాగు చేసే రైతులు వెడల్పాటి బోదెలపై (Broad Bed and Furrow) విత్తుకోవడం చాలా లాభ దాయకం. ఈ పద్ధతి వల్ల కురిసే కొద్దిపాటి వర్షపు నీరు కూడా బోదెల మధ్యలో నిలిచి నేలలోకి ఇంకు తుంది. ఇది పంటకు సుదీర్ఘకాలం అవసరమైన తేమను అందించి, దిగుబడి తగ్గకుండా కాపాడు తుంది.పాల్గొన్న ప్రతినిధులు:ఈ కార్యక్రమంలో తాళ్లపాలెం గ్రామానికి చెందిన రైతులు తాళ్లపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కౌనాకళ్ల నాగరాజు, శ్రీకాకుళపు నాగేశ్వరరావు, జొన్నల బాబూరావు, రామ్మోహనరావులతో పాటు మండల వ్యవసాయ అసిస్టెంట్లు సాయి, స్వామి తదితరులు పాల్గొన్నారు.





# దోమల లార్వా నియంత్రణకు గంబూజియా చేపలు

**లోతట్టు ప్రాంతాల్లో నిల్వ నీటిని గుర్తించి ముందస్తు చర్యలు**
**మలేరియా, డెంగ్యూ నివారణపై ప్రజలకు అవగాహన**



మచిలీపట్నం, ప్రజా భూమి ప్రతినిధి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు వైద్య, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో లోతట్టు ప్రాంతాల్లో దోమల లార్వా వృద్ధికి అనుకూలంగా ఉన్న నీటి నిల్వలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం స్థానిక నారాయణపురంలో నిల్వ ఉన్న నీటిలో గంబూజియా చేపలను విడుదల చేశారు.దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులను అరికట్టేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బంది ప్రజలకు సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు.నీటి నిల్వ ప్రాంతాల్లో దోమల లార్వాలను గంబూజియా చేపలు తినడం ద్వారా వాటి వృద్ధిని నియంత్రించవచ్చని అధికారులు తెలిపారు. ప్రజలు కూడా ఆరోగ్య సిబ్బందికి సహకరించి దోమల నివారణ చర్యల్లో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీ, మున్సిపల్ ఆరోగ్య అధికారి అల్లాడ సుబ్రహ్మణ్యం, వైద్యాధికారి డాక్టర్ వీరేంద్ర, నారాయణపురం ఇన్‌చార్జి నాగరాజు, వైద్య సిబ్బంది మట్టా ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సానుకూల అభిప్రాయంలో నెల్లూరు జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం

**నెల్లూరు జిల్లా 76.6 శాతం స్కోర్‌తో రాష్ట్రంలో ప్రథమ ర్యాంకు**
**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను ప్రత్యేకంగా అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



ప్రజాభూమి ప్రతినిధి,నెల్లూరు:

ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అందించడంలో నెల్లూరు జిల్లా సాధిస్తున్న ప్రగతికి మరో గుర్తింపు లభించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలో గురువారం జరిగిన జిల్లా కలెక్టర్ల 8వ సమావేశంలో జిల్లాల వారీగా ప్రజల సానుకూల అభిప్రాయాల (పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్)పై నిర్వహించిన సమీక్షలో ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా 76.6 శాతం స్కోర్‌తో రాష్ట్రంలో ప్రథమ ర్యాంకు సాధించింది.ఈ సందర్భంగా ప్రజల సానుకూల అభిప్రాయంలో నెల్లూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా యంత్రాం గం సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ సాధించిన ఈ ఫలితాన్ని ప్రశంసించిన ముఖ్యమంత్రి, ఇదే స్ఫూర్తితో మరింత వేగంగా జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని సూ చించినట్లు సమీక్షలో పేర్కొన్నారు.జిల్లాలో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, వివిధ శాఖల పనితీరుపై ప్రజల్లో ఏర్పడిన సానుకూల అభిప్రాయానికి ఈ ఫలితం నిదర్శనంగా నిలిచింది. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో, నిరంతర పర్యవేక్షణతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చేస్తున్న కృషికి ఇది ప్రతిబింబంగా నిలిచింది.ప్రత్యేకంగా ఎస్ఏపీ కార్యక్రమంలో పాజిటివ్ పర్సెప్షన్ 67.5 శాతం నుంచి 84.2 శాతానికి, ఎఫ్‌లైన్ సర్వేలో 70.6 శాతం నుంచి 81.4 శాతానికి, ఆర్ఓఆర్ మ్యుటేషన్లలో 68.5 శాతం నుంచి 78.5 శాతానికి గణనీయంగా పెరిగింది. ఆసుపత్రుల పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ సేవలు, గృహ నిర్మాణ పథకం, ఇసుక, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, పారిశుద్ధ్యం, పాఠశాల విద్య తదితర అంశాల్లోనూ ప్రజల సానుకూల అభిప్రాయం మెరుగుపడింది.పాఠశాల విద్యకు సంబంధించిన ప్రజల సానుకూల అభిప్రాయం 84.4 శాతం నుంచి 86.2 శాతానికి, 3-6 ఏళ్ల చిన్నారుల సేవలపై 78.7 నుంచి 80.7 శాతానికి, గర్భిణీలు, బాలింతల సేవలపై 83.3 నుంచి 84.5 శాతానికి పెరిగింది. పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ ఆసుపత్రి సేవలు కూడా 76.2 నుంచి 81.2 శాతానికి మెరుగుపడ్డాయి. కాలుష్య నియంత్రణ మండలి సేవలు 95.8 శాతం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 90.9 శాతం, పట్టణ అన్న క్యాంటీన్లు 85.9 శాతం, రీ-సర్వే 85 శాతం, రేషన్ పంపిణీ 84.5 శాతం, ఇసుక సేకరణ 83.4 శాతం సానుకూల అభిప్రా యాన్ని సాధించాయి.రాష్ట్రంలోని 28 జిల్లాల పనితీరును పరిశీలించిన ఈ సమీక్షలో నెల్లూరు జిల్లా 76.6 శాతం పాజిటివ్ పర్సెప్షన్‌తో మొదటి స్థానంలో నిలవడం జిల్లా కలెక్టర్ నాయకత్వంలో జిల్లా యంత్రాంగం పనితీరుకు, అధికారుల సమష్టి కృషికి, క్షేత్రస్థాయి సిబ్బంది అంకితభావానికి, ప్రజల సహకారానికి నిదర్శనంగా నిలిచింది.ప్రజల సంతృప్తినే పరిపాలనకు ప్రధాన కొలమానంగా తీసుకు ని, ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, వేగంగా ప్రజలకు చేరువ చేయడంతో పాటు, ముఖ్య మంత్రి ఇచ్చిన ప్రోత్సాహంతో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లాను అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు.

# విజయ గణపతికి 630 కిలోల మహా లడ్డూ

**భక్తిశ్రద్ధలతో సమర్పిస్తున్న మల్లయ్య స్వీట్స్ అధినేత వెంకటేశ్వరరావు**
**ఆరు లక్షల యాభై వేల రూపాయల వ్యయంతో లడ్డూ తయారీ**



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

మంగినపూడి సముద్రతీరంలో కొలువుదీరనున్న 63 అడుగుల మట్టి విజయ గణపతికి అపురూపమైన నైవేద్యాన్ని సమర్పించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్థానిక మల్లయ్య స్వీట్స్ అధినేత, రోటరీ క్లబ్ అధ్యక్షుడు గౌర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏకంగా 630 కిలోల భారీ లడ్డూను స్వామివారికి భక్తిశ్రద్ధలతో సమర్పించనున్నారు. సుమారు ఆరు లక్షల యాభై వేల రూపాయల వ్యయంతో ఈ మహా లడ్డూను తయారు చేస్తున్నారు.ఈ సందర్భంగా ఈడేపల్లిలోని మల్లయ్య స్వీట్స్ కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర సత్సంకల్పంతో మంగినపూడి సముద్రతీరంలో తొలిసారిగా 63 అడుగుల భారీ మట్టి విజయ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవాల కోసం నిర్వాహకులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని చెప్పారు. వినాయక చవితి రోజైనా ఈనెల 14వ తేదీన వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమవుతాయని అప్పటినుండి 11 రోజులు పాటు ఈనెల 24వ తేదీ వరకు స్వామి వారిని ఉపాలయాలను దర్శించేందుకు దాదాపు పది లక్షల మందిపైగా ఉభయ రాష్ట్రాల నుండి భక్తులు వస్తారని ఆశిస్తున్నట్లుగా తెలిపారు.స్వచ్ఛమైన శెనగపిండి, నెయ్యి, సుగంధ ద్రవ్యాలతో పవిత్రంగా 630 కిలోల మహా లడ్డూను తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ లడ్డూను ఈ నెల 19వ తేదీ అర్ధరాత్రి నాటికి నగరం నుంచి భారీ ఎత్తున క్రేన్ సహాయంతో మంగినపూడి సముద్రతీరానికి చేర్చనున్నట్లు వివరించారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తి చేతిలో లడ్డూను ఉంచి నైవేద్యంగా సమర్పించనున్నట్లు తెలిపారు.విజయ గణపతి విగ్రహంలోని స్వామివారి చేతిని రెండు వేల కిలోలకు పైగా బరువును మోయగలిగే విధంగా ప్రత్యేకంగా రూపొందించినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ఈ నెల 14వ తేదీ నుంచి 24వ తేదీ వరకు పదకొండు రోజుల పాటు మంగినపూడి సముద్రతీరంలో విజయ గణపతి కొలువుదీరనున్నారని చెప్పారు. ఈ పదకొండు రోజులూ భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతూ, ప్రజలందరికీ సకల శుభాలను ప్రసాదించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.విజయ గణపతి ఆశీస్సులతో మచిలీపట్నం ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని, బందరు ఓడరేవు పనులు త్వరగా పూర్తయి అభివృద్ధి వేగం పుంజుకోవాలని ఆకాంక్షించారు. పరిశ్రమలు తరలివచ్చి స్థానిక యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభించాలని కోరుకున్నారు.విజయ గణపతికి మహా లడ్డూను సమర్పించే భాగ్యం తనకు కల్పించిన మంత్రి కొల్లు రవీంద్రకు, ఉత్సవ కమిటీ నిర్వాహకులకు వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. గణనాథుని కృపతో మచిలీపట్నం నగర ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



# వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- **గణేష్ ఉత్సవ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి అనుమతులు పొందాలి**
- **ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదు**
- **డీఎస్పీ మురళీ నాయక్, సీఐ నరసింహులు**

ప్రజాభూమి, వేంపల్లె

వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ మురళీ నాయక్, సీఐ నరసింహులు సూచించారు. గురువారం స్థానిక పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినాయక మండపాల నిర్వా హ కులు తప్పనిసరిగా గణేష్ ఉత్సవ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి అనుమతులు పొందాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘించి డీజేలు వినియోగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి ఊరేగింపుల్లో పాల్గొనడం, గొడవలకు దిగడం వంటి చర్యలకు పాల్పడరాదన్నారు. నిమజ్జనం, ఊరేగింపు వివరాలను ముందుగానే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మండపాల వద్ద పరిశుభ్రత పాటించాలని, అన్నదానం సమయంలో ప్లాస్టిక్ ప్లేట్లు, పేపర్ గ్లాసులు వినియోగించరాదన్నారు. హిందూ, ముస్లింలు కలిసి మెలిసి వినాయక చవితి పండుగను సామరస్యంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సహకరించాలని వారు సూచించారు. ఈ సమావేశంలో ఎస్సై తిరుపాల్ నాయక్, పోలీస్ సిబ్బంది, హిందూ, ముస్లిం మతపెద్దలు, వినాయక మండపాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.




Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677